VISALAANDHRA Phone No: 75301 ఉదయం ★★★ Regd No. 203

# విశాలాంధ్ర

| | ఎలాకుద్వారా | పోస్టుద్వారా |
|---|---|---|
| వెల | రు. 4.70 | 5.00 |
| 3 నెలలకు | 14.10 | 15.00 |
| 6 నెలలకు | 28.20 | 30.00 |
| సంవత్సరమునకు | 56.40 | 60.00 |

దినపత్రిక 15 పైసలు
ఆదివారం సంచిక 20 పైసలు

సంపుటి 21 సంచిక 279 | విజయవాడ 5-1-72 బుధవారం | 6 పేజీలు 15 పై.

203782

గుణము పొడుపు
అక్షలాడుల్లు సుపయోగించు
సాధారణము పాకెట్టు తీపు ఉమ్ము
సంజీవ్ గారుడు పంచ్ పౌడర్
I.O.L.K. ఔషధయుక్తమైనది: పండ్లసంకటములను అణచును
నమ్మకమైన ఆయుర్వేద ఔషధములు
అత్యంతమైన్ సరముల బలవృద్ధి టానిక్
ఉజ్జీలా ఆరోగ్యమును వృద్ధిపరచును
బ్రుంగామలక తైలము
సోల్ ఏజంట్లు: యునైటెడ్ కెమిస్ట్స్ మదరాసు, హైదరాబాద్, విజయవాడ, బంబాయి-19
మా స్టాకిస్టులుగా వుండుట మీ కిష్టమేనా ?



అజయ్ భవన్ ప్రారంభోత్సవ దృశ్యం రిబ్బన్ కత్తిరిస్తున్న శ్రీ ఎస్. ఎ. డాంగే

# మార్చి 5, 8 తేదీలలో రాష్ట్ర శాసనసభకు ఎన్నికలు

## ఎన్నికల కమిషన్‌కు రాష్ట్రప్రభుత్వ సూచన

హైదరాబాద్, జనవరి 4

రాష్ట్ర శాసనసభకు మార్చి 5 మరియు 8 తేదీలలో ఎన్నికలు జరిపించాలని ఎన్నికల కమిషన్‌కు రాష్ట్రప్రభుత్వం సూచించింది. రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి శ్రీ ఎస్ ఎ ఖాదర్ నేడు యిక్కడ యు ఎన్. ఐ విలేకరికి తెలియజేశారు.

ఎన్నికలను నిర్వహించిన కార్యక్రమం ఈ క్రింది విధంగా వుండాలని ఎన్నికల కమిషన్‌కు రాష్ట్ర ప్రభుత్వం సూచించింది. నామినేషన్ల ఉపసంహరణ చివరి తేదీ 12. పోలింగ్ మార్చి 5 మరియు 8 తేదీలు.

### కేంద్ర కమిషన్ తాత్కాలిక అంగీకారం

న్యూఢిల్లీ, జనవరి 4

దేశంలో 13 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలలో ఎన్నికలు జరిపే తేదీలను ప్రధాన ఎన్నికల కమిషనర్ శ్రీ సేన్‌వర్మ ప్రకటించారు.

ఇది తాత్కాలిక నిర్ణయం మాత్రమేనని ఆయన చెప్పారు.

ఈ నిర్ణయం ప్రకారం ఆంధ్రప్రదేశ్‌లో మార్చి 5, 8 తేదీలలో నే ఎన్నికలు జరుగుతాయి.

### అభ్యర్థులఎన్నికపై రాష్ట్రనాయకులకు ప్రధాని ఆదేశాలు

న్యూఢిల్లీ, జనవరి 4

ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ ఆంధ్రప్రదేశ్‌కు చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులను పిలిపించి, రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థుల ఎన్నికపై వివరమైన ఆదేశాలు

(మిగతా 2 వ పేజీలో)

### తెలంగాణాలోని ఆంధ్ర ఉద్యోగుల బదిలీ సమస్య

#### రాష్ట్రప్రభుత్వ ఉత్తర్వు

హైదరాబాద్, జనవరి 4

తెలంగాణా ప్రాంతంలోని సచివాలయ సెక్షన్ మరియు ప్రాంతీయ కార్యాలయాలలో పని చేసే ఆంధ్రప్రాంతం ఉద్యోగుల బదిలీలకు సంబంధించి రాష్ట్రప్రభుత్వం నిన్న ఒక జి. ఓ. ను జారీచేసింది ఈ జి.ఓ. ప్రకారం పైన పేర్కొన్న కార్యాలయాలలో పనిచేసే ఆంధ్రప్రాంతం ఉద్యోగులు, ఆంధ్రప్రాంతానికి బదిలీ అయేందుకు తమ ఇష్టం వచ్చిన ప్రదేశాలను ఎన్నుకోవచ్చును. జి. వో. లో ఇంకా క్రింది వివరంగావుంది.

తెలంగాణా ప్రాంతంలోని ప్రాంతీయ సచివాలయ సెక్షన్ కార్యాలయాలలో పనిచేసే కొంత

(మిగతా 2 వ పేజీలో)

### పారిస్ శాంతి చర్చలు

పారిస్, జనవరి 4

గురువారంనాడు వియత్నాంపై శాంతిసంప్రదింపులు తిరిగి ప్రారంభించాలని అమెరికా, ఉత్తర వియత్నాం ప్రతినిధులు అంగీకరించారు.

దాదాపు నెల్లాళ్ళుగా ఈ సంభాషణలలో స్తబ్ధత ఏర్పడింది.

### అత్యవసర సర్వీసులుగా సింప్సన్ గ్రూప్ కంపెనీలు

#### కార్మికవర్గంపై డి.యం.కె. ప్రభుత్వ దాడి

మద్రాసు, జనవరి 4

సింప్సన్ గ్రూప్ కంపెనీలను అత్యవసర సర్వీసులుగా ప్రకటించాలని తమిళనాడు ప్రభుత్వం నిర్ణయించినట్లు ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధి నేడిక్కడ చెప్పారు.

1971 భారత రక్షణనిధిచట్టంలో 119 వ నిబంధన క్రింద ఈ ప్రకటన చేయనున్నారు.

పారిశ్రామిక వివాదాల చట్టంలో 3 వ సెక్షన్ క్రింద విచారణ కోర్టు ఏర్పరచడానికి కూడా ప్రభుత్వం నిర్ణయించింది. దీనికై ఒక హైకోర్టు న్యాయమూర్తి నియమించబడతారు.

తమ యూనియన్‌కు డి. యం. కె. నాయకత్వాన్ని మార్చాలని, గతంలో మేనేజ్‌మెంట్‌తో ఈ నాయకత్వం చేసుకున్నఒప్పందాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సింప్సన్ కార్మికులు దాదాకాలంగా సమ్మె చేస్తున్న విషయం పాఠకులకు విదితమే.

(తొలివార్తలు తొలి పే జ్లో)

# రహస్య జీవితంనాటి రోజులను మరచిపోవద్దు

## అజయ్‌భవన్‌ను ప్రారంభిస్తూ డాంగే ఉద్బోధ

న్యూఢిల్లీ, జనవరి 4

పార్టీ ఉపేక్షణంలో వున్నప్పుడు రహస్య జీవితంలో చేసిన త్యాగాలను, కష్టాలను మరచిపోరాదని కమ్యూనిస్టుపార్టీ అధ్యక్షులు శ్రీ యస్. ఎ. డాంగే అన్నారు.

కొత్తగా నిర్మించిన అజయ్ భవన్ కేంద్ర పార్టీ కార్యాలయం "అజయ్ భవన్"ను ప్రారంభిస్తూ పార్టీ రహస్య జీవితం కాలంనాటి నుండి యిప్పటివరకు జరిపిన పోరాటాలను వివరించారు. కమ్యూనిస్టుపార్టీ స్థాపనానాటి స్మృతులను స్మరణకు తెచ్చుకుంటూ ఆయనిలా అన్నారు.

"ఆ కాలంలో వేలాది కార్మికులను జైళ్ళలో పెట్టారు. చిత్రహింసలు పెట్టారు. అరిచేతిలో కార్మికులు. పార్టీని ఉపేక్షించినప్పుడు రహస్యజీవితం గడిపుతూనే కార్యకర్తలు ప్రధానమైన పోరాటాలను నడిపారు."

అజయ్‌భవన్ దేశంలోని జాతీయ ప్రజాస్వామ్య శక్తుల పురోగతికి చిహ్నమన్నారు.

ఇంగ్లాండ్ విముక్తిలో భారత్ చేసినట్లు రష్యా స్థాపన సహించిన రైతాంగాన్ని కూడా అభినందిస్తూ ఇది గమనించతగ్గ పరిణామమన్నారు.

భారత్ సైన్యం ఆధునికం, మెరుపులో మేటి, యింకా అనేక రంగాలలో పోరాడింది. అయితే ఎప్పుడూ మరొక దేశం విషయ జోక్యం మన పై సైన్యం పోరాడలేదని పేర్కొన్నారు.

తరువాత డాక్టర్ అధికారి మాట్లాడుతూ పార్టీ నిర్మాణంలో అజయ్‌భవన్ విశ్వరూపంగా అభివర్ణించిన కృషిని వివరించారు. 1925 నుండి అయిన పార్టీని అంటిపెట్టుకుని నిలుచుకోలేకపోయారన్నారు.

భవనానికి అయిన పేరు పెట్టడంద్వారా పార్టీకి అయిన చేసిన సమర్థవంతమైన సేవలకు, దేశంలో ప్రజాతంత్ర ఉద్యమ నిర్మాణానికి చేసిన కృషికి జోహార్లర్పిస్తున్నాం, అని అన్నారు.

డాక్టర్ అధికారి అంతకు ముందు భవనంలో ఎన్నాళ్లు చేయబడ్డ మూడు మేమొరియల్‌లను ప్రారంభోత్సవం చేశారు. భవన నిర్మాణంలోను, నిధుల సేకరణలోను మూడు ప్రముఖ వ్యక్తులను నిర్వహించారని ఆయన అన్నారు.

అంతకుముందు పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ రాజా రాజేశ్వర రావు మాట్లాడుతూ ఈ స్మారక భవన నిర్మాణానికి తమకున్న శక్తితో పాటు కార్యకర్తలు, పాలుపంచుకోవడం ఎలా ముందుకొచ్చారో వివరించారు. ఈ సందర్భంలో సమయం లో మూడు లేకపోవటం వివరాకరం.

స్మారక భవన నిర్మాణాన్ని తన చేతుల మీదుగా నే పూర్తి చేయించాలని, దానిని తాను చూడాలనే మూడు ప్రగాఢ వాంఛను శ్రీ రాజేశ్వరరావు గుర్తు చేశారు.

భవన నిర్మాణంలో తోడ్పడిన పార్టీ కార్యకర్తలకు, పాలుపంచుకున్నవారికు శ్రీ రాజేశ్వరరావు జాతీయ సమితి తరపున కృతజ్ఞతలు తెలియ చేశారు.

సమావేశం మధ్య పోహనసింగ్ తోష్ ఎర్రజెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా అనేక మంది పార్టీ కార్యకర్తలు, నాయకులు, పాలుపంచుకున్నారు.

### బస్సు ప్రమాదంలో 14 మంది మృతి

కొల్హాపుర్, జనవరి 4

ఇక్కడికి 45 కిలోమీటర్ల దూరంలో గల శంభీరావల్లి సమీప వేదు ఒక ప్రైవేటు బస్సు ప్రమాదానికి గురికావడం 14 మంది మరణించారు.

### ముజిబ్ విడుదల వెంటనే జరుగకపోవచ్చు?

#### కరాచీ వార్త

కరాచీ, జనవరి 4

షేక్ ముజిబుర్ రహ్మాన్ విడుదల ఈ వారాంతంలోగా జరుగక పోవచ్చునని కరాచీ నుండి వెలువడిన వార్తలు తెలియ జేస్తున్నాయి.

భుట్టో తన అధ్యక్షపదవిని వేడుకలు రేపు ఇక్కడికి 100 కి.మీ. మీటర్ల దూరంలో లర్కానాలో జరుపుకుంటారు. అంతే వచ్చే శుక్రవారంలోగా రావల్పిండికి భుట్టో చేరుకునే అవకాశాలేవు.

ముజిబుర్‌తో మరోసారి జట్టు జరుపు కానీ భుట్టో ప్రకటించిన విషయం పాఠకులకు విదితమే

### రెడ్‌క్రాస్ నాయకుని నిరాకరణ

ఢాకా, జనవరి 4

షేక్ ముజిబుర్ రహ్మాన్‌ను స్వదేశం తీసుకుని వచ్చేందుకు తమ విమానం రావల్సిందిగా వెళ్ళిందని వార్తలను అంతర్జాతీయ రెడ్‌క్రాస్ బృందం నాయకుడు రోనాల్డ్ మార్టిన్ నిరాకరించారు.

రెడ్‌క్రాస్ సంస్థ విమానం రావల్సిందిగా బయలుదేరి వెళ్ళిందని యు. పి. ఐ. విలేకరి పంపినవార్తను కొట్టివేశారు ప్రచారంచేసింది.

ఇక్కడికి అందుకున్న వార్తలప్రకారం ముజిబ్ విడుదల అనంతరం అయనను తరలించేందుకు ఏర్పాటు చేయవలసిందిగా కోరినట్లు అంతర్జాతీయ రెడ్‌క్రాస్ సంస్థను పాకిస్తాన్ ప్రభుత్వం కోరినట్లు తెలుస్తున్నది.

నల్గొండజిల్లా కమ్యూనిస్టుసమితి సభ్యులు

# శ్రీ పి. రామిరెడ్డి దారుణ హత్య

## కస్తలగ్రామంలో కాంగ్రెస్ ఎం.ఎల్.ఎ. శ్రీనివాసరావు గూండాలచే; పోలీసులకుమ్మక్కు

హైదరాబాద్, జనవరి 4

నల్గొండ జిల్లా కమ్యూనిస్టుసమితి సభ్యులైన శ్రీ పి. రామి రెడ్డిని, నల్గొండ తాలూకా కస్తాల గ్రామంలో స్థానిక కాంగ్రెస్ శాసన సభ్యులైన శ్రీ శ్రీనివాసరావుకు చెందిన గూండాలు నేటి ఉదయం 7.30కు దారుణంగా హత్యచేశారు.

నేటి ఉదయం శ్రీ పి. రామిరెడ్డి తమ పొలంలో కడవు తీసుకుంటుండంగా శ్రీనివాసరావు గూండాలు పొలంపైకివెళ్ళి పని చేసుకుంటున్న శ్రీ రామిరెడ్డిని హత్యచేశారు.

తమ ప్రత్యర్థిని చంపామని ఆ గూండాలు గ్రామంలోకి వచ్చి ఊరేగింపు జరిపారు. ఊరేగింపు జరుపుతూ గ్రామంలో ఉన్న కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు పాలుపంచుకోవడం ఇష్టంలేని వారిచేత వారిని గూండాలు హింసించారు.

ఈ సమయంలో శ్రీ రామిరెడ్డి ప్రాణం పూర్తిగా పోలేదని, కొనవూపిరితో ఉన్నారని గూండాలకి తెలిసి వారిని తిరిగి పొలానికి వెళ్ళి శ్రీ రామిరెడ్డి ప్రాణాలు పోయేదాకా అయనను అమానుషంగా హింసించారు.

ఈసమయంలోనే విషయంతెలుసుకున్నవచ్చిన కమ్యూనిస్టుకార్యకర్త అయిన శ్రీ మెండు మారెయ్యను గూండాలు కొట్టగా అయనకు గాయాలయ్యాయి. అయన తప్పించుకొని నల్గొండకు రాగా జిల్లాపార్టీ కార్యదర్శి శ్రీ బి ధర్మభిక్షం పోలీసుపోర్టుయిచ్చి, శ్రీ మారెయ్యను ఆస్పత్రిలో చేర్పించారు.

కస్తాలలో జరిగిన దారుణ హత్యావార్త నల్గొండలో పార్టీ కార్యాలయానికి కార్యవర్గ సమావేశం జరుగుతున్న సమయంలో మధ్యాహ్నం 1 గంటకు అందింది. వార్త తెలిసిన వెంటనే కార్యదర్శి శ్రీ ధర్మభిక్షం డి. ఎస్. పి కి పోలీసుల హత్య చేసిన గూండాలను తక్షణం అరెస్టు చేయాలని రిపోర్టు ఇవ్వగా ఈ సాయంత్రం 5 గంటల వరకు డి.ఎస్.పి నల్గొండ పట్టణంలోనే ఉన్నారు.

### శ్రీ ధర్మభిక్షం డిమాండ్

కస్తాల గ్రామంలో జరిగిన హత్యకు స్థానిక పోలీసు సబ్ ఇన్‌స్పెక్టర్ బాధ్యత ఇస్తున్నారు. కనుక ఈ కేసులో నేరస్తులను పట్టుకోవడానికి హైదరాబాదునుండి సి. ఐ. డి లను పెషల్ బ్రాంచి పోలీసులను నియమించాలని నల్గొండ జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ ధర్మభిక్షం డిమాండ్ చేస్తున్నారు.

### శ్రీ రామిరెడ్డికి జోహార్లు

నల్గొండలో జరుగుతున్న జిల్లాపార్టీ కార్యవర్గ సమావేశం శ్రీ రామిరెడ్డికి జోహార్లర్పిస్తూ వారసులుగా తమగౌరవాభిమానాలను ప్రకటిస్తూ తీర్మానించారు. శ్రీయుతులు బి. ధర్మభిక్షం, వి. నారాయణరావు, కె రామచంద్రారెడ్డి, మొదలైనకమ్యూనిస్టుపార్టీ నాయకులు హాజరై పాటిల్ కస్తాల గ్రామానికి వెళ్ళారు.

### శరణార్థుల తరలింపు

రాయ్‌పూర్, జనవరి 4

ఇక్కడి మాన్‌గూడ్ శిబిరాల నుండి 12 వందల ఇంగ్లా శరణార్థులు మొదటి దళం తరువాతి ప్రత్యేక రైలులో బంగ్లాదేశ్‌కు బయలుదేరింది.

వీరంతా తూర్పు పాక్ ప్రభుత్వ మాజీ ఉద్యోగులు.

ఈ శిబిరాలకు చెందిన 1200 మంది జనవరి 5 వ తేదీన బయలుదేరుతారని శిబిరాల ప్రధాన నిర్వాహకులు కర్నల్ ఎస్. పి. నందీ పి. టి. ఐ. కు తెలిపారు.

# మరోసారి చర్చలు జరిపి ముజిబుర్ విడుదల

## భుట్టో వెల్లడి

న్యూఢిల్లీ, జనవరి 4

ముజిబుర్‌తో మరోసారి చర్చలు జరిపి విడుదల చేస్తామని భుట్టో కరాచీ సభలో చెప్పారు. (తొలివార్తలు నిన్న ఇచ్చాం.)

(పంచ)

ముజిబ్ విడుదలకు అంగీకరించడంద్వారా తన పైగల పెద్దభారాన్ని ప్రజలు తొలగించారని భుట్టో అన్నారు.

అధ్యక్ష పదవిని స్వీకరించిన అనంతరం భుట్టో ప్రసంగించిన మొదటి బహిరంగ సభ అదే. భుట్టో ప్రజలకు యిలా తెలిపారు:

"మేము యుద్ధమును విడుదలసమస్యపై మాట్లాడుకున్నాము."

"మేము స్వేచ్ఛగా వున్నామా?" ముజిబుర్ రహ్మాన్ అడిగిన మొదటి ప్రశ్న అది.

"మీరు స్వేచ్ఛగా వున్నారు. వెళ్ళవచ్చు" అని నేను జవాబిచ్చాను.

"నాకు మరికొంత సమయం యివ్వండి. విడుదల సమస్యపై ప్రజల అనుమతి తీసుకుంటాను" అని నేను చెప్పాను.

ముజిబుర్ తుదకు ముక్కలాంటివాడిని కొంతమంది ప్రజలు అన్నారు. శత్రుమాదేందుకు ఎలాంటి మనహీనులను అతనకం బేడు "అయనను వెళ్ళనివ్వండి" అని కొందరితో నేను అంగీకరిస్తాను.

ఈ మాటలన్న తరువాత "అయనను విడుదల చేయాలని మీదుకొరుతున్నారా" అని పాక్ అధ్యక్షుడు ప్రజలను సుద్దేశించి ప్రశ్నించారు.

ఇందుకు తాము అంగీకరిస్తున్నామని అని నూచిస్తూ ప్రజలలో పెక్కుమంది చేతు లెత్తారు. హర్షధ్వానాలు చేసారు.

యాహ్యాను ఉరితీయ్యాలని అంతకుముందు కొందరు కేకలు వేశారు.

కేకలను నిలుపుదల చేయాలని భుట్టో కోరారు.

"జనరల్ యాహ్యాఖాన్ పెక్కు విషయాలను ప్రజలకు తెలుపలేదు." అని భుట్టో అన్నారు.

పాకిస్తాన్ ఈ స్థితికి ఎ విధంగా వచ్చిందో తరిత నిర్ణయించుకోలదని దాదాపు 80 నిముషాలపేపు ఉర్దూలో ప్రసంగించిన భుట్టో అన్నారు.

ముజిబుర్‌తో సమగ్ర చర్చలు జరిపి

(మిగతా 2 వ పేజీలో)

ముఖ్యగమనిక
7-1-1972
మ్యాట్నీతో ప్రారంభం
విజయవాడ రాజకుమారిలో
అమ్మా ఫిలిమ్స్ వారి
చెల్లెలి కాపురం
శ్రీఫిలిమ్స్
7-1-72 మ్యాట్నీతో విశాఖపట్టణం - పరమేశ్వరిలో

పనామా
అభిమాని-
పరిచయం
అతనికి భారతీయ వస్తువులంటే ఇష్టం. నిజంగా భారతీయ సువాసన లంటేనే. భారతమ్మ విచక్షణతో ఆదేశించి పొగ త్రాగే వ్యక్తి. అతను కమ్మని, మంచి పనామాతో ఆనందంతో పొంగి పోతాడు. అతనికి బాగా తెలుసు—తన పనామా నిపుణులచే శ్రేష్టమైన వర్జీనియా పూగాకులను ఎరి చేయబడి, దాని నాణ్యత జాగరూకతతో గర్వకారణంగా కాపాడబడినదని.
అతన్ని కొంచెం కదిపి చూడండి. జాతీయ భావాన్ని ఒలక పోసి మాట్లాడుతాడు; పనామా మన దేశపు బ్రాండు, మనందరి స్వంతం అని వక్కాణిస్తాడు. జాతి గౌరవాన్ని భంగపరచే విదేశీ యాజమాన్యం గల అంతర్జాతీయ బ్రాండ్ల మోహానికి అతను ఎప్పుడూ బానిస కాజాలడు. తన అభిప్రాయాలలో మెచ్చుకో దగ్గ ధైర్యం గల అతనికి పనామా అంటేనే అభిమానం. దానిని ఎల్లప్పుడూ భారతీయ సిగరెట్టు పరిశ్రమకు తలమానికంగా కొనియాడుతాడు.
Panama 20 CIGARETTES
GTC A GOLDEN E
గోల్డెన్ టొబాకో కంపెనీ లిమిటెడ్, బొంబాయి-58.
పూర్తిగా భారతీయమైనది—
యాజమాన్యం • అజమాయిషీ
నిర్వహణ • సాంకేతిక నైపుణ్యం
GT (P)-704-Tel

# బంగ్లాదేశ్‌కు ప్రపంచ శాంతిసంఘ ప్రతినిధివర్గం

## —శ్రీ రమేష్ చంద్ర వెళ్లడి

న్యూఢిల్లీ, జనవరి 3

ఢాకా పర్యటించి వచ్చినవారిగా ప్రపంచ శాంతిసంఘం ప్రతినిధి వర్గాన్ని బంగ్లాదేశ్ ప్రభుత్వం ఆహ్వానించిందని ప్రపంచ శాంతిసంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ రమేష్ చంద్ర నేడిక్కడ వెల్లడించారు.

జనవరి 17 వ తేదీన ప్రతినిధివర్గం ఢాకాకు రానున్నది. ఆహ్వానం వచ్చిన్నీ బంగ్లాదేశ్ విదేశాంగమంత్రి అబ్దుస్ సమద్ వచ్చించారు.

బంగ్లాదేశ్ ప్రభుత్వంచే ఆహ్వానించబడిన మొట్టమొదటి అంతర్జాతీయ సంస్థ ప్రపంచ శాంతి సంఘం. నిర్వహించిన కీలకమైన పాత్రకు కృతజ్ఞత అని శ్రీ రమేష్ చంద్ర తెలిపారు.

బంగ్లాదేశ్‌కు అనుకూలంగా ప్రపంచ ప్రజాభిప్రాయాన్ని సమీకరించడంలో శాంతి సంఘం నిర్వహించిన పాత్ర మహత్తరమైనది. 'ప్రపంచ శాంతి సమితికి ఋణపడి ఉన్నాం. ఆ ఋణం తీర్చలేనిది' అని బంగ్లాదేశ్ ప్రధాని జాబ్దీన్ అన్నమాటలను ఆయన పేర్కొన్నారు.

ప్రపంచ శాంతిసంఘ అధ్యక్షవర్గ కమిటీ సమావేశానికి సమర్పించే నివేదికను బంగ్లాదేశ్ పర్యటన అనంతరం ప్రతినిధివర్గం తయారుచేస్తుంది. జనవరి 28 నుండి 31 వ తేదీవరకు హెల్సింకీలోజరుగనున్న ఈ సమావేశానికి 60 దేశాల నుండి 120 మంది ప్రతినిధులు హాజరు కానున్నారని ఆయన చెప్పారు.

వైద్య సహాయం, పునరావాసం, మైత్రి వంటివాటిపై ఆ నివేదిక కేంద్రీకరిస్తుంది.

ప్రపంచ శాంతి సంఘం అత్యున్నత సంస్థ బంగ్లాదేశ్‌పై నివేదికను ఆమోదించడం మాత్రమే గాక, బంగ్లాదేశ్‌కు సహాయం, పునరావాసం, మైత్రి వంటివాటిపై ఆ నివేదిక కేంద్రీకరిస్తుంది.

## ఒకతల్లి ఒడినుండి మరో తల్లివద్దకు

బాన్సూర్ (అడిషా), జనవరి 3

ఇక్కడనుండి మా స్వదేశం వెడుతూవుంటే ఒక తల్లి వద్దనుండి మరో తల్లివద్దకు వెడుతున్నట్లుగా ఉంది అని బంగ్లాదేశ్ తిరిగి వెడుతున్న శరణార్థి శ్రీ ప్రేమకృష్ణ బిశ్వాస్ నేడు అన్నారు.

రెండువేల మందితో ఒక ప్రత్యేక రైలు బయల్దేరింది. దీనితో గత రెండు రోజులుగా యిక్కడినుండి స్వదేశం బయల్దేరిన శరణార్థుల సంఖ్య 8 వేలకు పెరిగింది.

## అలీన విధానానికి కట్టుబడిన కాంగ్రెస్

### శ్రీ చంద్రజిత్ యాదవ్

న్యూఢిల్లీ, జనవరి 3

అలీన విధానానికి, శాంతియుత సహజీవనానికి, ఇరవైశాల అంతర్జాతీయ వ్యవహారాలలో జోక్యం చేసుకోకుండా వుండేవిధానానికి కాంగ్రెస్ కట్టుబడి వున్నదని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ చంద్రజిత్ యాదవ్ నేడు అన్నారు.

ఇక్కడకు 60 కిలో మీటర్ల దూరంలో గల కమలాపూర్ హైస్కూలు కాలేజికి ప్రాంతీయ వాదం చేస్తూ ఎవరికి వ్యతిరేకంగా పోరాడాలని భారత్ కోరదని ప్రధాని స్పష్టం చేశారని అయన అన్నారు.

## భారత్‌కు ఇరాక్ క్రూడాయిల్ సరఫరా పెంపు

న్యూఢిల్లీ, జనవరి 3

భారత్ క్రూడాయిల్ అవసరాలను 50 శాతం వరకు తీర్చేందుకు ఇరాక్ సంసిద్ధత తమ వ్యక్తం చేసింది.

క్రూడ్ సరఫరాపై చర్చలు జరిపేందుకు భారత ప్రతినిధివర్గం గతవారం ఇరాక్‌లో పర్యటించింది.

భారత ప్రతినిధి వర్గానికి ఇరాక్ యీ విషయాన్ని తెలియచేసింది.

పరిమితకాలమ్మల్ క్రూడ్ అయిల్ అమ్మేందుకు ఇరాక్ యింకనూ సిద్ధమే తన పరిపక్వత తమ వ్యక్తంచేసింది. అయితే మరికొన్ని సమస్యల మూలము సరఫరా చేయలేనని ఇరాక్ యిచ్చిన తెలిపింది.

## ఉత్కళ కాంగ్రెసుకు గంగాధర మహాపాత్ర రాజీనామా

భువనేశ్వర్, జనవరి 3

ఉత్కళ కాంగ్రెసు నాయకులు గంగాధర మహాపాత్ర నేడు పార్టీకి రాజీనామా చేశారు.

కాంగ్రెసుతో విలీనమయ్యే సమస్యపై పార్టీలో తీవ్రమైన అభిప్రాయభేదాలు తలెత్తడం కారణంగా శ్రీ మహాపాత్ర పై నిర్ణయాన్ని గైకొన్నారు.

## భారత్‌పై వలసవాద దేశాల కుట్రలు

### ప్రధాని విమర్శ

జోధ్‌పూర్, జనవరి 3

భారత్‌కు వ్యతిరేకంగా పాకిస్తాన్‌కు కొన్ని విదేశశక్తులు ప్రోత్సహిస్తున్నాయి. వలసవాద శక్తులు కుట్రలకు ఇదొక కొనసాగింపు తప్ప మరేమీకాదు అని ప్రధాని శ్రీమతి గాంధీ నేడిక్కడి బహిరంగసభలో అన్నారు.

భారత్‌కు బలహీనపరచడానికి ఎలాంటి యత్నాలు చేసినా సహించేదిలేదు. ఈ నాడు ప్రపంచంలో బలాబలాల సమతూకం అనే సిద్ధాంతానికి కాలం చెల్లింది. బంగ్లాదేశ్ విజయం వలసవాదంపై సాధించిన విజయం ప్రపంచ శాంతికి ప్రశస్తాస్థానం ప్రయోజనాలను బంగ్లా విజయం సూచిస్తున్నది అని ఆమె అన్నారు.

ఈ యుద్ధంలో భారతదేశం కేవలం ఆయుధాలతోనే గెలవలేదు. ప్రజాస్వామ్యం వంటి ఉన్నత లక్ష్యాల కృతనిశ్చయంవల్ల ఈ విజయం సాధించాం అన్నారు.

అంతకుముందు జోధ్‌పూర్ రాజకుటుంబానికి చెందిన పురాతన కిల్లాన్ని రాజస్థాన్ ముఖ్యమంత్రి ప్రధానికి బహూకరించారు.

## రాష్ట్రపతి పాలనలో ఎన్నికల సర్దుబాటు

### స్వతంత్ర పార్టీ నిర్ణయం

బొంబాయి, జనవరి 3

రాష్ట్రపతి పాలన వలనను జరుగనున్న ఎన్నికలలో జాతీయస్థాయిలో ఇతర పార్టీలతో పొత్తు పెట్టుకోవాలని స్వతంత్రపార్టీ పార్లమెంటరీబోర్డు నేడు నిర్ణయించింది. అయితే రాష్ట్రస్థాయిలో "ప్రగతికోసం ప్రతిపక్ష పార్టీలతో" స్థానిక సర్దుబాట్లు చేసుకొనేందుకు రాష్ట్రపార్టీలకు అనుమతి ఇవ్వాలని నిర్ణయించింది.

పార్టీ ఎన్నికల ప్రణాళికను రూపొందించే నిమిత్తం శ్రీ హెచ్. యం. పటేల్ నాయకత్వాన పార్లమెంటరీబోర్డు సమావేశమై పై విధంగా నిర్ణయించింది. పార్టీ ఎన్నికల ప్రణాళికలో నిర్దిష్ట కార్యక్రమం విషయానికి సంబంధించి కొన్ని మార్పులు చేసినా పార్టీ మౌలిక విధానాలను మార్చరాదని పార్లమెంటరీ బోర్డు అభిప్రాయపడింది.

పార్లమెంటరీబోర్డునిర్ణయాలను పార్టీప్రధాన కార్యాలయం నేటి సాయంత్రం పత్రికలకు విడుదల చేసింది.

రాజస్థాన్‌లో 150 అసెంబ్లీ స్థానాలకు పోటీ చేయాలని పార్టీ పార్లమెంటరీ బోర్డు కేంద్ర పార్టీకి తెలియజేసింది.

ఆంధ్రప్రదేశ్‌లో 120స్థానాలకు, తొండయిర్ 4 స్థానాలకు, గుజరాత్‌లో 75స్థానాలకు, మహారాష్ట్రలో 16స్థానాలకు, మైసూరులో 115స్థానాలకు, కశ్మీర్‌లో 4స్థానాలకు, పోటీచేయాలని అభ్యర్థిస్తూ లేఖ సిఫారసులు కేంద్రపార్లమెంటరీబోర్డుకు అందాయి ఇతర రాష్ట్రాలపార్టీల విషయాలు అందవలసి వుందని పత్రికా ప్రకటన తెలియజేసింది. ఈ సిఫారసులపై కేంద్ర పార్లమెంటరీబోర్డు ఇంతవరకు ఎలాంటినిర్ణయాలు చేయలేదు.

## డిసెంబరు 10 నే పాక్ ఓడిపోయింది

### శ్రీ స్వరణ్ సింగ్

ఫిరోజ్‌పూర్, జనవరి 4

ఎన్నికైన అవామీలీగ్ ప్రతినిధులకు అధికారం అప్పగిస్తానని గత డిసెంబరు 10 వ తేదీన అప్పటి తూర్పు బెంగాల్ గవర్నర్ సలహాదారు జనరల్ రాల్ వ్యాన్సనీ అంగీకరించినప్పుడే పాకిస్తాన్ భారత్ చేతిలో ఓడిపోయిందని విదేశాంగ మంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ గతరాత్రి ఇక్కడ కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో అన్నారు.

అమెరికా నౌకాదళానికి లొంగి చేతులెత్తకూడదని యాహ్యాఖాన్‌కు బలాన సమావేశంలో పాల్గొంటున్న భుట్టో టెలిఫోన్‌ద్వారా సలహా యిచ్చారని శ్రీ స్వరణ్ సింగ్ తెలియజేశారు.

బంగ్లాదేశ్‌లో జనహత్యను నిలుపుజేసి, శరణార్థుల సమస్యపై భారత్‌తో సంప్రదించాలని పాకిస్తాన్ పైనికముఖాలు దాని స్నేహితులైన అమెరికా, చైనాలు సలహా యిస్తే పాకిస్తాన్ బాగుంగా వుండేదని అయన అన్నారు.

బంగ్లాదేశ్‌ను భారత్ తక్షణమే గుర్తించడం ద్వారా దానికి విస్తరణ కాంక్షలేదని, బంగ్లాదేశ్‌ను సార్వభౌమ స్వతంత్ర దేశంగా పరిగణించిందని స్పష్టమైందని అయన అన్నారు.

## ప్రస్తుతానికి పశ్చిమ రంగంలో దళాల ఉపసంహరణ లేదు

### జగ్ జీవన్ రామ్

న్యూఢిల్లీ, జనవరి 3

పశ్చిమ సరిహద్దులో ఎప్పుడూ తానికి భారత సేనలను ఉపసంహరించేదిలేదని రక్షణ మంత్రి శ్రీ జగ్‌జీవన్‌రామ్ తెలిపారు.

'సాప్తాహిక హిందుస్తాన్' ప్రత్యేక విలేకరికి యిచ్చిన ఇంటర్వ్యూలో ఆయన యీ విషయం తెలిపారు.

శ్రీ జగ్‌జీవన్‌రామ్ యింకా యిలా తెలిపారు:

హిందూమహాసముద్రం శాంతిమండలంగా వుండాలి. భారతీయులను తెలియడానికే తన్నవ నౌకాదళాన్ని అమెరికాదాడు బంగాళాఖాతంలోకి పంపారు. అయితే ఎట్టి గందరగోళమూ చేయకుండా ఆ నౌకా దళం తిరిగి వెళ్ళిపోయిందుకు సంతోషం.

సోవియట్ యూనియన్ పూర్తిగా భారత తరఫున నిలిచింది. ఈ క్లిష్ట సమయంలో మనకు గొప్ప నైతిక బలాన్ని యిచ్చింది.

## ప్రజాతంత్ర శక్తుల అభిప్రాయానికి విజయం

### ముజిబ్ విడుదలనిర్ణయంపై తాజుద్దీన్ వ్యాఖ్య

ఢాకా, జనవరి 3

"ఇస్లామాబాద్ నిరంకుశ ప్రభుత్వం ప్రజాతంత్ర అభిప్రాయానికి తలొగ్గవలసివచ్చింది" అని ముజిబ్ విడుదల నిర్ణయం వార్తపై వ్యాఖ్యానిస్తూ బంగ్లాదేశ్ విదేశ వ్యవహారమంత్రి తాజుద్దీన్ అహ్మద్ పేర్కొన్నారు.

"పిత్రపద్ధతితో మేము యుద్ధం చేసే ప్రోద్బల మహానాయకుడు మా మధ్య వుండాలన్నది, రక్తసిక్తమైన బంగ్లాదేశ్ ప్రజలు తిరిగి నమ్మకాలు" అని అహ్మద్ పేర్కొన్నారు.

### మైత్రి సంఘం హర్షం

భారత్-బంగ్లాదేశ్ మైత్రిసంఘం ముజిబురరహ్మాన్ బేషరతుగా విడుదల చేయటంపై వ్యాఖ్యానిస్తూ పాకిస్తాన్‌తోపాటు మొత్తం ఉపఖండంలో ప్రజాతంత్ర శక్తులు యిది విజయమని పేర్కొన్నారు.

మైత్రి సంఘం తరపున న్యూఢిల్లీలో ఒక ప్రకటనచేస్తూ బంగ్లాదేశ్ ఎంబాసీఢిల్లీ అధ్యక్షులు షేక్ ముజిబ్ వెంటనే వచ్చి తన దేశంలో ప్రజల మధ్య సమ్మిళిత స్థానాన్ని ఆలంకరించవలసిన ఆశాభావాన్ని ప్రకటించారు.

### వ్యాఖ్యకు అమెరికా విదేశాంగశాఖ నిరాకరణ

షేక్ ముజిబుర్ రహ్మాన్‌ను విడుదల చేస్తున్నట్లు కరాచీలో భుట్టో చేసిన ప్రకటనపై వ్యాఖ్యానించేందుకు వాషింగ్టన్‌లోని విదేశాంగ కార్యాలయం నిరాకరించింది.

వ్యాఖ్య చేయవలసిందిగా విలేకరులు పత్రికి చేయగా విదేశాంగాఖ ప్రతినిధి దాన్లైన్‌బే మాట్లాడుతూ "ఇస్లామాబాద్‌లోని ప్రస్తుత పరిస్థితిలో ఎదోకొంత తెలిసిచ్చే పర్య ఉపయోగకరంగా ఉంటుందని అమెరికా ప్రభుత్వం భావిస్తున్నది" అన్నారు.

### ఢాకాలో కాన్సులేట్ కార్యాలయం కొనసాగింపు

బంగ్లాదేశ్ గుర్తింపు సమస్య తో లేకి పోకుండా ఢాకాలోని తన కాన్సులేట్ కార్యాలయం కొంత కాలం వరకు చేస్తుందని బ్రే అన్నారు.

### ఉద్రిక్తతలు తొలగించవచ్చు

సర్వోన్నత నాయకుడు జయప్రకాశ్ నారాయణ్ ముజిబ్ విడుదల నిర్ణయంపై పార్టీలో వ్యాఖ్యానిస్తూ ఉప ఖండంలో ఉద్రిక్తతలు యీ ఒక్క చర్య తొలగించవచ్చునని అన్నారు.

ముజిబ్‌ను విడుదలను అంగీకరించిన పక్షాన పాకిస్తాన్ ప్రజలకు, తలొగ్గే భుట్టోను అభినందనలు తెలియ చేయవలసి వున్నదన్నారు

### సంతోషకర వార్త

కేంద్ర హోంశాఖ సైట్ మంత్రి కె. పి. ఎంత్ ముజిబ్ విడుదలపై మాట్లాడుతూ చాల సంతోషకర వార్త అన్నారు.

బంగ్లాదేశ్ రిపబ్లిక్‌లో సముచిత స్థానాన్ని తీసుకునేందుకు ముజిబ్ వెంటనే స్వదేశం వెళ్ళేందుకు అనుమతించడం జరుగుకుంటదని ఆశాభావాన్ని వెలిబుచ్చారు.

## హిందూ మహాసముద్రంలో ఎంటర్‌ప్రైజ్

వాషింగ్టన్, జనవరి 4

అయిదు క్షిపణి నౌకలు ఇంకా దాని వెంటవున్న మరో 9 నౌకలు ఇంకా హిందూ మహాసముద్రంలోనే వున్నాయని పెంటాగన్ విన్న ప్రకటించింది.

ఈ నౌకలు సింహళం, మాలదీవులమధ్య ప్రస్తుతం తిరుగుతున్నాయి భారత్ - పాకిస్తాన్ యుద్ధ సమయంలో యీ నౌకలు హిందూమహాసముద్ర ప్రాంతానికివచ్చాయి.

## భారత్, సోవియట్‌లకు కృతజ్ఞత

### ముజిబ్ పతీమణిచే

ఢాకా, జనవరి 3

ముజిబ్ విడుదలగూర్చిన వార్తలు విన్నాక, తమ భర్తవిడుదలకై సహాయం చేస్తున్న భారత్, సోవియట్ యూనియన్‌లకు ముజిబ్ సతీమణి తమ కృతజ్ఞతలు తెలియజేశారు.

ముజిబ్ విడుదలగురించిన వార్తలు వినగానే ఆమె ఆనంద బాష్పాలు కార్చారు. ఆ క్షణంలో తన భావాలను వ్యక్తం చేయలేనన్నారు.

ఆమె యీ మాటలు చెపుతున్న సమయంలో ఆమె చెంత యిద్దరు కుమార్తెలు, ముగ్గురు కుమారులు, అల్లుడు, మనుమడు వున్నారు.

ముజిబ్ విడుదల వార్త వినగానే వెలాది ప్రజలు ముజిబ్ సతీమణి గృహం వద్దచేరి తమ ఆనందాన్ని వ్యక్తంచేశారు.

### ఢాకాలో ఆనందోత్సాహాలు

ఢాకాలోని వీధులలో ప్రజలు ఆనందోత్సాహంతో నృత్యంచేశారు.

"జై బంగ్లా" "ముజిబ్ జిందాబాద్"

## భుట్టో సమ్మతి

(1 వ పేజీ తరువాయి)

దుకు తిరిగి రావల్సిందిగా పిలుస్తాలనని పాక్ అధ్యక్షుడు తెలిపాడు.

ముజిబురను "దేశభక్తుల పాకిస్తానీ"గా అయిన వర్ణించాడు.

"భారత్‌తో స్నేహం చేసేందుకు పాకిస్తాన్ సిద్ధంగా వున్నది. పాకిస్తాన్ అభిప్రాయాలను భారత్ అర్థం చేసుకోలగితే భారత్ నాయకులతో తర్చలు జరిపేందుకు న్యూఢిల్లీ రేపే వెళ్ళేందుకు నేను సిద్ధంగా వున్నాను" అని అయన అన్నారు.

"మునిగిపోతున్న నౌకను కాపాడాలని నేను ప్రయత్నిస్తున్నాను. తీరానికి తీసుకు రావాలని ప్రయత్నిస్తున్నాను.

తూర్పు, పశ్చిమ పాకిస్తాన్ సమస్యలను, భారత్‌తో మనం ఎలాంటి సంబంధాలు వుంచుకోవాలి అన్న సమస్యలను అర్థం చేసుకొనేందుకు నేను ప్రయత్నిస్తున్నాను" అనిఅయన అన్నారు.

ఎనులలోకి చేరవలసిందని కరాచీలో సమ్మె చేస్తున్న కార్మికులకు ఆయన విజ్ఞప్తి చేశారు.

"మేము మీ మిత్రులము మీకు ఎదిరీ చేయాలనని వాగ్దానం చేస్తున్నాను. నేను భారత్‌తో పోరాడగలను. కాని మీతో పోరాడలేను" అని ఆయన కార్మికుల నుద్దేశించి అన్నారు.

ముజిబ్ విడుదల సమస్యపై సోవియట్ యూనియన్, చైనా, అమెరికా దేశాల ప్రతినిధులతో కాసు తర్చలు జరిపానని భుట్టో వెల్లడించారు. ముజిబురను విడుదలచేసే ముందు తాను తన ప్రభుత్వ అనుమతి పొందాలని వారికి చెప్పానని అన్నారు.

"భారతప్రజలతో మాట్లాడాలని కోరుకుంటున్నాను. మనకు పేదరికం వున్నది. భారతీయులకు కూడా పేదరికం వున్నది. ఉభయ దేశాలలోని పెట్టుబడిదారులు ప్రజలకు వ్యతిరేకంగా కుట్రలు జరుపుతున్నారు. అని ఆయన అన్నారు.

భుట్టో తన ప్రసంగంలో ముజిబురరహ్మాన్‌ను "మాదు పాకిస్తాన్" నాయకునిగా పేర్కొన్నారు.

రావల్పిండి తిరిగి వెళ్ళే ముందు తమ స్వప్నాలైన బార్కాన్ ఎల్లబ్బాకి వెళ్ళ మన్నట్లు భుట్టో తెలిపారు కరాచీ ఎప్పుడు వెళ్ళేది ఆయన తెలపలేదు.

బార్కాన్ పట్టణం కరాచీకి 5 వందల కిలోమీటర్ల దూరంలో వున్నది.

## జీవిత చరిత్ర

ప్రపంచ వ్యాప్తంగావున్న ప్రగతిశీల శక్తులను ఎంతగానో ఆకర్షించిన ముజిబురు గత మూడు దశాబ్దాలుగా పాకిస్తాన్ ప్రజల శ్రేయస్సుకై నిర్విరామంగాకృషి చేస్తున్నారు.

ఆయన మేధాసంపన్నుడు, గొప్ప వక్త భారతదేశానికి మిత్రుడు, అంతేకాక జాతీయ అంతర్జాతీయ రంగాలలో కాలానుగుణంగా మార్పులను ప్రవేశపెట్టాలని కోరే ప్రగతిశీల రాజకీయ నేతకూడా.

నెలు బంగ్లా బంధువు కావియాడిపడుతున్న ముజిబురు వరేద్ పూర్ జిల్లా (బంగ్లాదేశ్) తుంగిపారా గ్రామంలో, ఒక మధ్యతరగతి రైతు కుటుంబంలో 1920లో జన్మించారు. కలకత్తాలోని ఇస్లామిక్ కళాశాలలో ఉన్నత విద్య పూర్తిచేసి పట్టా పొందారు

### రాజకీయ రంగంలోకి

భారతదేశం బ్రిటిష్ సామ్రాజ్య వాదం పాలనలోవున్న కాలంలోనే ముజిబురు రాజకీయ రంగంలో ప్రవేశించారు.

1943 లో ఆయన అఖిలభారత ముస్లిం విద్యార్థి సంఘం కౌన్సిల్ సభ్యుడుగా ఎన్నికయ్యారు. గోపాల్ గంజ్ సబ్ డివిజన్ ముస్లిం లీగ్ కార్యదర్శిగా ఎన్నికైనారు.

బెంగాల్ విభజిత వెంటనే ప్రగతిశీల భావాలగల ముజిబురు, ముస్లింలీగ్‌ను త్యజించి పాకిస్తాన్‌లో ప్రజాస్వామ్యయుతమైన సంస్థను, తూర్పు పాకిస్తాన్ ముస్లిం విద్యార్థి సంఘాన్ని స్థాపించారు.

ప్రజా వ్యతిరేకతతో కుదుగట్టిన పాక్ పాలకులు. ముజిబురు పై పెక్కు కుట్రకేసులు పెట్టి, 1947-49 మధ్య కాలంలోనే 4 సార్లు జైలుకు పంపారు.

పాకిస్తాన్ ఏర్పడిన తరువాత ఆయన దాదాపు దశాబ్దకాలం జైలుశిక్షలనుభవించారు.

పాకిస్తాన్‌లో ముస్లీలిగ్ విధ్వంసం జరగడం వల్ల ఖైదీగా కలసి ముజిబురు 1949లో అవామీలీగ్ స్థాపించారు. 1954లో తూర్పు పాకిస్తాన్ రాష్ట్రశాసనసభ్యుడుగా ఎన్నుకొనబడి సంవత్సరంపాటు వాణిజ్య పారిశ్రామిక మంత్రిగా పనిచేశారు తరువాత అవామీలీగ్ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు. పూర్తి కాలాన్ని పార్టీ నిర్మాణ కార్యక్రమానికి వినియోగించే నిమిత్తం మంత్రివదవికి రాజీనామా చేశారు.

1955 లో ముజిబురు రహ్మాన్ భారత దేశంలో సౌహార్ద పర్యటన జరిపారు.

1958 లో అయూబ్‌ఖాన్ అధికారాన్ని చేపట్టి, రాజకీయ పార్టీలను నిషేధించి, ముజిబురపై 9 కేసులు పెట్టి జైలులో పెట్టారు 1960 లో ముజిబ్ విడుదల చేయబడ్డారు. 1962 లో తిరిగి అరెస్టు చేశారు, 1965 నాటి అప్పీలు కొట్టివేశారు. 1966 లో ఆయన ఆరు అంశాల కార్యక్రమాన్ని ఆలిండియా సమావేశం ఆమోదించింది.

అయూబ్‌ను దింపి పాక్ గద్దె కెక్కిన యాహ్యాఖాన్ 1970 డిసెంబరులో జరిపిన మొట్టమొదటి పాక్ స్వాతంత్ర్య ఎన్నికలలో 167 జాతీయ అసెంబ్లీ స్థానాలను ముజిబ్ నాయకత్వానగల అవామీలీగ్ గెలిచినప్పటికీ మెజారిటీని సాధించింది (మొత్తం స్థానాలు 313 ఇందులో (అప్పటి తూర్పుపాకిస్తానాలు 16 అయితే పశ్చిమ పాక్ పీపుల్స్‌పార్టీ నాయకులు భుట్టోతో కలసి యాహ్యాఖాన్ కుట్రజరిపి. ముజిబ్‌ను అధికారాన్ని అప్పగించటానికి నిరాకరించి". ఆయనను బందించడమే కాక బంగ్లాదేశ్ ప్రజలపై మార్షల్ లా ప్రయోగించి ఎవరి దరఖాస్తులనైనా వెంటనే పరిష్కరించాల్సిందిగా అయా అధికారులను కోరడం జరిగింది.

ప్రజా ప్రయోజనాల దృష్ట్యా ఈ చర్యను తీసుకొనడం జరిగిందని ప్రభుత్వం తెలియజేసింది. కొత్త ఉద్యోగంలో చేరే ఉద్యోగులకు తమ సీనియారిటీని కలిగివుండే అర్హత వుంటుందని. ఉద్యోగుల బదిలీలవల్ల ప్రస్తుతమున్న ఉద్యోగులను రిటర్న్ చేయడం జరగదని ప్రభుత్వం తెలియజేసింది తగినగ్రేడులో అదనపు ఉద్యోగాల సృష్టించటానికి అనుమతి పొందవచ్చును.

## పాక్‌లో ప్రజా ప్రతినిధులకు అధికారంబదిలీకై డిమాండ్

### — వలీఖాన్ ప్రకటన

న్యూఢిల్లీ, జనవరి 4

పాకిస్తాన్‌లోని వివిధ రాష్ట్రాలలో ఎన్నికైన ప్రజా ప్రతినిధులకు అధికారాన్ని అప్పగించాలని నేషనల్ అవామి పార్టీ అధ్యక్షుడు ఖాన్ అబ్దుల్ వలీఖాన్ నేడు డిమాండ్ చేశారు.

ప్రతిష్టంభన తొలగించేందుకు పార్టీ కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ వలీఖాన్ అన్నారని పాక్ రేడియో తెలిపింది.

వాయువ్య సరిహద్దు, బెలూచిస్థాన్ రాష్ట్రాలు అసెంబ్లీలో నేషనల్ అవామీపార్టీ ఎక్కువ పెద్ద పార్టీ.

జమాయత్-ఎ-ఇస్లామీ నాయకుడు జాతీయ అసెంబ్లీ సమావేశాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

## ప్రధాని ఆదేశాలు

(1 వ పేజీ తరువాయి)

యిచ్చారని తెలుస్తున్నది. ఎన్నికల ప్రచారానికి సంబంధించిఖాదా ప్రధాని వ్యక్తమైన ఆదేశాలిచ్చారు.

ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాలలో పోటీ చేసే అభ్యర్థుల జాబితాలను ఎక్కగ్రీవంగా ఆమోదించ యటానికి కృషి చేయుచున్నారు రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ మహమ్మద్ ఇస్మాయిల్, తెలంగాణా ప్రాంతీయ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీ టి అంజయ్యలు ప్రధానికి హామీ యిచ్చారు.

రాష్ట్ర మంత్రి వర్గంలో మాజీ తెలంగాణ ప్రజాసమితి అభ్యర్థులకు తగిన ప్రాతినిధ్యం యివ్వకపోయినప్పటికి అభ్యర్థుల ఎన్నిక విషయంలో పక్షపాతం చూపించడం జరగదని శ్రీ అంజయ్య ప్రధానికి తెలియజేశారు.

పార్టీ కార్యక్రమం అమలుకు చిత్తశుద్ధితో పనిచేయగల అభ్యర్థులను మాత్రమే ఎన్నిక చేయవలసిందిగా ప్రధాని యిదువున నాయకులను కోరినట్లు తెలుస్తున్నది. వివిధ వర్గాలకు ప్రతినిధ్యం కల్పించేలాపున రాష్ట్ర సమస్యలు తమ దృష్టిలో వుంచుకోవటం ముఖ్యమని ప్రధాని సూచించారు.

సమావేశం అనంతరం శ్రీ అంజయ్య విలేకరులతో మాట్లాడుతూ, అభ్యర్థుల విషయంలో డాక్టర్ చెన్నారెడ్డి, ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు సహకరించగలరన్న విషయంలో తనకేమాత్రం సందేహం లేదని తెలియజేశారు

మాజీ ముఖ్యమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డితోసహా అందరి సహకారం లభించగలదని తానాశిస్తున్నానని శ్రీ ఇస్మాయిల్ తెలిపారు.

## బంగ్లాదేశ్‌కు కేరళ డాక్టర్లు

కొట్టాయం, జనవరి 4

బంగ్లాదేశ్‌లో సేవచేయడానికి ఇక్కడి మెడికల్ కాలేజీ అసుపత్రికి చెందిన ఐదుగురు డాక్టర్లు నేడు బయలుదేరారు.

వీరికి రైల్వేస్టేషన్‌లో జిల్లా కలెక్టరు, పలువురు డాక్టర్లు వీడ్కోలిచ్చారు.

## తెలంగాణా నుండి పోటీచేసే కాంగ్రెస్ అభ్యర్థుల పేర్లు

### శ్రీ మదన్ మోహన్ వివరణ

విశాఖపట్నం, జనవరి 4

తెలంగాణాప్రాంతం నుండి కాంగ్రెస్ అభ్యర్థులుగా శాసనసభకు పోటీచేసేవారి జాబితాను తెలంగాణా ప్రాంతానికి చెందిన ప్రదేశ్ కాంగ్రెస్ అడ్‌హాక్ కమిటీ సభ్యులు, ఆంధ్రప్రదేశ్ ఎన్నికల కమిటీ సభ్యులు త్వరలో సమావేశమై తుది రూపమిస్తారని మంత్రి శ్రీ మదన్ మోహన్ అన్నారు.

శ్రీ మదన్ మోహన్ మాజీ తెలంగాణా ప్రజాసమితి అభ్యర్థులుగా వున్న విషయం పాత్రికేయులకు విదితమే.

తుదిరూపు మిచ్చిన ఈ జాబితాను నేడుగా కేంద్ర ఎన్నికల కమిటీకి పంపుతామని, దాని నుండి ఒకదానిని ప్రదేశ్ ఎన్నికల కమిటీకి అందజేస్తామని అయన అన్నారు.

## ప్రభుత్వ ఉత్తర్వు

(1 వ పేజీ తరువాయి)

మంది ఉద్యోగులకు ఆంధ్ర ప్రాంతంలోని అదే జిల్లాలో చేర్చుకోవాలనే విషయాన్ని ప్రభుత్వం గత కొద్ది రోజులుగా పరిశీలిస్తున్నది. మామూలు పరిస్థితులలో అయితే ఆయాకాలంలో ఉద్యోగాలయిచ్చే అవకాశాలే. అభ్యర్థయ్యే కాలీసుంటే బదిలీ చేసే అధికారం వుంటుంది, అయితే ఆంధ్రప్రాంతానికి బదిలీ కావాలని కోరేవారి సంఖ్య పెరిగిపోవటంతో ప్రతి యూనిట్‌లోను అవసరమైనన్ని పోస్టులు ఏర్పాటు చేయాలని ఆయా అధికారులను ఆదేశించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈవుత్తరువు క్రిందకువచ్చే ఎవరి దరఖాస్తులనైనా వెంటనే పరిష్కరించాల్సిందిగా అయా అధికారులను కోరడం జరిగింది.

ప్రజా ప్రయోజనాల దృష్ట్యా ఈ చర్యను తీసుకొనడం జరిగిందని ప్రభుత్వం తెలియజేసింది. కొత్త ఉద్యోగంలో చేరే ఉద్యోగులకు తమ సీనియారిటీని కలిగివుండే అర్హత వుంటుందని. ఉద్యోగుల బదిలీలవల్ల ప్రస్తుతమున్న ఉద్యోగులను రిటర్న్ చేయడం జరగదని ప్రభుత్వం తెలియజేసింది తగినగ్రేడులో అదనపు ఉద్యోగాల సృష్టించటానికి అనుమతి పొందవచ్చును.

## శ్రీ రామకృష్ణారావు విమర్శ

ప్రభుత్వం తీసుకున్న పై తర్యను ఆంధ్ర ఉద్యోగుల సమన్వయ కమిటీ కన్వీనర్ శ్రీ ఐ. వి. రామకృష్ణారావు తీవ్రంగా విమర్శించారు.

ఈ ఉత్తరువులను వెంటనే వుపసంహరించి, సర్వీసులను క్రమబద్ధం చేయటానికి పథకాన్ని రూపొందించాలని ఆయన ఒక పత్రికా ప్రకటనలో డిమాండ్ చేశారు.

సర్వీసులను క్రమబద్ధం చేయటమే ఈ సమస్యకు పరిష్కార మార్గమని. ఇది యిరువర్గాల ఉద్యోగులకు లాభదాయకమని అన్నారు. ఈ పథకాన్ని అమలు చేయటాన్ని ప్రభుత్వం వాయిదా వేస్తున్నదని, ఇందుకు గల కారణాలు అందరికి తెలిసినవేనని తెలియజేశారు.

ఆంధ్ర ప్రాంతంలో పనిచేసే తెలంగాణా ప్రాంతం ఉద్యోగులకు సంబంధించి ఇలాంటి ఉత్తరువులేనే ఎందుకు జారీచేయలేదని అయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఉద్యోగులలో ఒక వర్గాన్ని బదిలీ చేయటం ప్రజా ప్రయోజనాలకు అవసరమా అని అయన అన్నారు. ఆంధ్ర ప్రాంతంలో పని చేస్తున్న వివిధ కాడరులోకు చెందిన ఉద్యోగులకు సంఖ్య అధికంగా వుండటమే ఇందుకు కారణమా అని అన్నారు.

ఈ విషయానికి సంబంధించి ప్రభుత్వం ఖచ్చితమైన, వాస్తవమైన సంఖ్యను ప్రకటించాలని అన్నారు రాష్ట్ర ప్రజలు, దేశ ప్రజలు వాస్తవాన్ని గుర్తించ గలరని తెలియ చేశారు.

ఏకపక్షంగా ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులను అయన విమర్శించారు. ఇరు ప్రాంతాలకు చెందిన ఉద్యోగులకు సమన్యాయం కలగా వుండేలాగున సమస్యను పరిష్కరించడానికి శ్రీ జె భోజ్కారావు, ముఖ్యమంత్రి . నరసింహారావులతో జరుపుతున్న చర్చలు పూర్తికాకముందే యీ ఉత్తర్వులు జారీచేయడాన్ని విమర్శించారు.

గత 4, 5 సంవత్సరాలలో రిటైరై అయిన దిగువ కొలది 

# గుంటూరు తాలూకాలో వ్యవసాయ కార్మిక సభ్యత్వం మూడువేలు పూర్తి

## కోటాకుమించి మరో 500 చేర్పించేందుకు కృషి

గుంటూరు జనవరి 4

గుంటూరుజిల్లా వ్యవసాయ కార్మికసంఘ సభ్యత్వం 15 వేల కోటాలో గుంటూరు తాలూకా కిచ్చిన 3 వేల కోటా పూర్తయింది ఆ కోటాకు మించి మరో 500 సభ్యత్వం చేర్పించేందుకు కృషి జరుగుతున్నది.

గతంలో 16 గ్రామాలలో 2000 సభ్యత్వం పూర్తిచేశారు. డిసెంబరు 24 న పెనుమడ్లపూడిలో తాలూకా సంఘ కార్యదర్శి శ్రీ అకుల శివరామకృష్ణయ్య, తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ నాగళ్ళ రామకృష్ణయ్య, తాలూ కార్యదర్శి శ్రీ అలూరి వెంకటేశ్వరరావు శ్రీ గుడిమెట్ల ఎల్లయ్య, తదితర పార్టీ సభ్యుల దళంగా ఏర్పడి 600 సభ్యత్వం చేర్పించారు.

డిసెంబరు 25 వ తేదీన అత్మకూరులో శ్రీ అకుల శివరామకృష్ణయ్య, తాలూ కార్యదర్శి శ్రీ పట్టా కోటయ్య, దాసా శేషయ్య కలసి 250 సభ్యత్వం చేర్పించారు డిసెంబర్ 26 వ తేదీన పొన్నెకల్లు గ్రామంలో శ్రీ అకుల శివరామకృష్ణయ్య, ఎత్నలవారాయణ గుంటుపల్లి నరసింహారావు, పొదిలి విజయు, శీలాజీ కలసి 220 సభ్యత్వం చేర్పించారు

ఇంకా చింతలూరిపేట పద్ద ఉప్పులపాడు, ఎర్రబాలెం, ఇర్లపాటి గ్రామాలలో సభ్యత్వం, తుళ్ళూరు గ్రామాల కార్యకర్తలు కోటాకు మించి 500 సభ్యత్వం చేర్పించడానికి కృషి చేస్తున్నారు. చేర్పించిన సభ్యత్వం దునుం మొత్తం రాష్ట్ర సంఘానికి పంపారు.

### కుర్నూతల గ్రామ వ్యవసాయ కార్మిక సమావేశం

గుంటూరు తాలూకా కుర్నూతల గ్రామ వ్యవసాయ కార్మికుల సమావేశం డిసెంబరు 30 న జరిగింది. సమావేశంలో శ్రీయుతులు అకుల శివరామ కృష్ణయ్య, కోడిబత్తిని శివయ్య పంపు అవశ్యకతను గురించి వివరించారు. అప్పటికప్పుడే 60 మంది సభ్యత్వం తీసుకున్నారు.

### అత్మకూరు గ్రామ కమ్యూనిస్టుశాఖా సమావేశం

గుంటూరుజిల్లా అత్మకూరుగ్రామ కమ్యూనిస్టుశాఖ సమావేశం డిసెంబరు 22 న జరిగింది. శ్రీ అకుల శివరామకృష్ణయ్య దేశ రాజకీయ పరిస్థితి, పార్టీ నిర్ణయాలు వివరించారు. జనవరి నెలాఖరుకు పార్టీ సభ్యత్వ పునరుద్ధరణ పూర్తిచేయాలని నిర్ణయించారు.

### పొన్నెకల్లు శాఖ

గుంటూరు జిల్లా పొన్నెకల్లు శాఖ సమావేశం డిసెంబరు 28 వ తేదీన జరిగింది.

శ్రీ అకుల శివరామకృష్ణయ్య దేశ రాజకీయ పరిస్థితి, పార్టీ నిర్ణయాలు వివరించారు.

పార్టీ సభ్యత్వ పునరుద్ధరణ జనవరి నెలాఖరుకు పూర్తిచేయాలని నిర్ణయించారు.

# యువ కమ్యూనిస్టుల దళ ప్రచారం

## కందుకూరు తాలూకాలో

కందుకూరు, జనవరి 4

ఒంగోలుజిల్లా కందుకూరు తాలూకాలో యువ కమ్యూనిస్టు కార్యకర్తలు శ్రీయుతులు వారి కొట్టెంగం, రావుల వెంకయ్య, ముప్పవరాజు వెంకటేశ్వరరావు డిసెంబరు 15 నుండి 29 వరకు తాలూకాలో వ్యవస్థితంచినలగ్రామకమ్యూనిస్టులకు విద్యార్థి, యువజన సంఘాలకు సమావేశపరచి బంగ్లాదేశ్ పోరాటాన్ని, లారన్ సోవియట్ మైత్రి ఒప్పందం పలితాన్ని కొద్దిపాటి మహాసభ తీర్మానాలను వివరిస్తూ దళప్రచారం సాగించారు.

ఈ ప్రచారం సందర్భంగా ప్రధానంగా యువకులను పురోగమింపజేశారు.

కొన్ని సమావేశాలలో ప్రదేశ్ యువజన సమాఖ్య అధ్యక్షులు శ్రీ వల్లూరి వెంకటేశ్వర్లు కూడా పాల్గొన్నారు. ఈ ప్రచారం సందర్భంగా పేరిచేడు, నరసరావుపాలెం, అయ్యప్పరాజుపాలెం, కామేపల్లి, పైడిపాడు, పింగళదొడ్లి, కందుకూరు, సింగరాయకొండ, పొన్నలూరు, ముప్పాళ్ళ, కోటపాడు తదితర గ్రామాలలో యువజన, పార్టీ శాఖా సమావేశాలు జరిపారు.

డిసెంబరు 23 న అయ్యపురాజుపాలెం శాఖ సభ్యత్వ వసూలు కార్యక్రమం పూర్తి చేయడం జరిగింది. తంగెళ్ళశాఖ సమావేశం గొబ్బూరిగోపాలరాజు అధ్యక్షతన డిసెంబరు 24 న సమావేశం జరిగింది.

పొన్నలూరు యువజనసంఘ సమావేశం డిసెంబరు 26 న పులి వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిపి, నమరీ భాషాను కన్వీనర్‌గా ఎన్నుకోవడమైనది.

ముప్పాళ్ళ పార్టీ శాఖ సమావేశం శ్రీ మారెడ్డి సుబ్బారెడ్డి అధ్యక్షతన జరిగింది. 8 గురుతో శాఖ ఏర్పాటుచేసి కూనం వెంకట్రామిరెడ్డిని శాఖా కార్యదర్శిగా ఎన్నుకోవడం జరిగింది.

ముప్పాళ్ళ హైస్కూలు విద్యార్థులను 30 మందిని యస్. వెంకట్రామిరెడ్డి అధ్యక్షతన సమావేశపర్చి విద్యార్థి సంఘం ఏర్పాటు చేయడం జరిగినది. కన్వీనర్‌గా శ్రీ మారెడ్డి వెంకటేశ్వర్లు ఎన్నికైనారు.

కొండపి గ్రామ శాఖాసమావేశం శ్రీ ఎస్. కె. మస్తాన్ అధ్యక్షతన డిసెంబరు 28 న జరిగింది. ప్రజాసంఘాల సభ్యత్వ కోటాలు తీసుకున్నారు.

### అఖిలభారత బాలల చిత్రకళా ప్రదర్శన

నెల్లూరు జనవరి 4

గుంటూరు జిల్లా నెల్లూరులో ఏప్రిల్ నెలలో అఖిలభారత బాలల చిత్రకళా ప్రదర్శన జరుగుతుంది. మార్చి 1 వ తేదీలోగా 6-18 సంవత్సరాల మధ్య వయస్సుగల తమ చిత్రాలను పంపాలి.

నివరాలకు శ్రీ వి. పూర్ణానందశర్మ, కార్యదర్శి, నవరంగ్ చిత్రకళాపరిషత్, నెల్లూరు, గుంటూరుజిల్లాకు వ్రాయాలి.

### కందుకూరులో అరుణపతాకావిష్కరణ

కందుకూరు, జనవరి 4

ఒంగోలు జిల్లా కందుకూరులోని కమ్యూనిస్టుపార్టీ కార్యాలయంవద్ద 1972 కొత్త సంవత్సరం సందర్భమున పట్టణ కమ్యూనిస్టు కాల కార్యదర్శి శ్రీ టి. శ్రీరాములు అరుణ పతాకాన్ని ఎగురవేశారు. ఈ ఉత్సవానికి పట్టణ యువజన, విద్యార్థులు 30 మంది హాజరైనారు.

తాలూకా కమ్యూనిస్టు సమితి సహాయ కార్యదర్శి శ్రీ కె. సవడారెడ్డి ఎర్ర జెండా ప్రాముఖ్యతను వివరించారు.

గ్రామీణవర్గ విముక్తికోసం పోరాడిన లెనిన్ జీవిత ప్రాముఖ్యతను వివరించి, ఆయన చరిత్రను తెలియజేయు పుస్తకములను ఒంగోలు జిల్లా విద్యార్థి ఫెడరేషన్ కార్యదర్శి శ్రీ ఆర్. వెంకయ్య పంచి పెట్టారు.

తదుపరి ఒక దళంగా యువజన, విద్యార్థులు కలిసి పట్టణంలో తిరిగి అనేకమంది ముఖ్యులకు "లెనిన్ జీవిత పుట్టాలు" పుస్తకాలు ఎందడమైనది

### కొటికలపూడిలో పబ్లిక్ కాల్ ఆఫీసు

విజయవాడ, జనవరి 3

విజయవాడ తాలూకా కొటికలపూడిలో యిటీవల పబ్లిక్ కాల్ ఆఫీసు (టెలిఫోను) ప్రారంభింపబడింది. ఈ గ్రామం తాలూకాలో మారుమూల వుంటూ కృష్ణా నదీ తీరంలో వుంది.

గత నెల 23 వ తేదీ సాయంత్రం విజయవాడ డి.ఇ.టి. శ్రీ రామానుజం అధ్యక్షతన యీ కార్యక్రమం జరిగింది.

పాలకొల్లు, జనవరి 3

స్థానిక సైకిల్‌షాపుల యజమానుల సంఘ అధ్యక్షులు శ్రీ వి. నరసింహమూర్తి అకాల మరణాన్ని పురస్కరించుకుని, డిసెంబరు 25 వ తేదీన పానుబూతిగా పట్టణంలోని అన్ని సైకిల్‌షాపులు మూసివేశారు

# 2 వేలు వ్యవసాయ కార్మిక, 350 రైతుసంఘ సభ్యత్వం

## కందుకూరు తాలూకాలో మరో 500 రైతుసంఘ, వెయ్యి వ్యవసాయ కార్మికసభ్యత్వం చేర్పించేందుకు నిర్ణయం

కందుకూరు, జనవరి 4

బంగోలుజిల్లా కందుకూరు తాలూకాలో యిప్పటికి 2 వేల వ్యవసాయ కార్మిక సభ్యత్వం, 350 రైతుసంఘ సభ్యత్వం చేర్పించారు. ఇంకా వెయ్యి వ్యవసాయ కార్మిక సభ్యత్వం, 500 రైతు సంఘ సభ్యత్వం చేర్పించాలని తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యవర్గం నిర్ణయించింది.

కందుకూరు తాలూకా కమ్యూనిస్టుసమితి కార్యవర్గ సమావేశం డిసెంబరు 29, 30 తేదీలలో శ్రీ డి. శంకరయ్య అధ్యక్షతన జరిగింది. గత సమావేశంనుండి నేటవరకు జరిగిన కార్యక్రమాలను సమీక్షించారు.

ఇప్పటికి 11 శాఖ సమావేశాలు జరిపినట్లు, వ్యవసాయ కార్మికసభ్యత్వం 2వేలు, రైతుసంఘ సభ్యత్వం 350 పూర్తి చేసినట్లు సమావేశంలో వెల్లడించారు. ఇంకావెయ్యి వ్యవసాయ కార్మిక సభ్యత్వం, 500 రైతు సంఘ సభ్యత్వం జనవరి 6 వతేదీ నాటికి చేర్పించాలని కార్యవర్గం తీర్మానించింది

కాసయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో శ్రీ కె. రాములు మహాజనార్థనారు.

కొండపి గ్రామ శాఖ సమావేశం డిసెంబరు 28 న శ్రీ యస్. మస్తాన్ అధ్యక్షతన జరిగింది. సమావేశంలో శ్రీరాములు, యువ కమ్యూనిస్టులు వారి కోట్టెంగం, రావుల వెంకయ్య, యం. సి. వెంకటేశ్వర్లు కూడ పాల్గొన్నారు.

### యువజనసంఘ నిర్మాణం

బందరు, జనవరి 3

బందరు తాలూకా కప్పలదొడ్డి గ్రామంలో గత నెల 30 వ తేదీ యువజన సంఘం నెలకొల్పబడింది. ఈ సందర్భంలో జరిగిన సమావేశానికి శ్రీ ఉమ్మడి గోపాలరావు అధ్యక్షత వహించారు.

యువజనసంఘ సభ్యత్వం 51 చేర్పించాలనీ, త్వరలో జరుగనున్న తాలూకా మహాసభకు ప్రతినిధులను ఎంపాలని నిర్ణయించారు.

శ్రీ నారిని ఓంకారం కన్వీనర్‌గా 11 మందితో కమిటీ ఎన్నికైంది. ఈ సమావేశంలో తాలూకా యువజన సమాఖ్య కన్వీనర్ శ్రీ మోదుమూడి రామారావు, విద్యార్థి నాయకుడు శ్రీ సేకా భాస్కరరావు హాజరై రిపోర్టు యిచ్చారు.

### చక్కెర ధరలు ప్రభుత్వ వైఖరి

(4 వ పేజీ తరువాయి)

జాతీయ సమాఖ్య 12 వ కార్యక్రమ సమావేశంలో డిసెంబరు 27 న తేదీన మాట్లాడుతూ శ్రీ అహ్మద్ ఈ విషయాన్ని ఉద్ఘాటించారు. మూడు రాష్ట్రాలలో మిల్లు యజమానులు క్వింటాలుకు 8.50 రూపాయలు చెల్లించడానికి అంగీకరించకపోతే అత్యవసర వస్తువుల చట్టం క్రింద కేంద్ర ప్రభుత్వం తగిన చర్య తీసుకుంటుందని కూడ ఆయన హెచ్చరిక చేశారు.

సహకార సంఘదార ఫ్యాక్టరీలు ఉన్నచోట 100/- లు కనీస ధరగా నిర్ణయించాలని కోరుతున్న ప్రభుత్వ వైఖరి దాని విధి తంగా వుంది. చక్కెర దిగుబడి నూటికి 6 వంతులు మాత్రమేవచ్చు ఖండసారీ ఫ్యాక్టరీలు ఆంధ్ర ప్రదేశ్‌లో కూడా ఉన్నచోట 85 రూపాయల నుండి 110/- రూపాయలవరకు యిస్తుంటే, అంతకంటె ఎంతో ఎక్కువ దిగుబడి వచ్చే చక్కెరమిల్లు యజమానులు కనీసం ఉన్నచోట 100/- లు చెల్లించడానికి అంగీకరించక పోవడంగానీ, ప్రభుత్వాలు యీ విషయాన్ని మిల్లు యజమానుల దయా దాక్షిణ్యాలకు వదిలివేయడంగానీ సదాలోచనమైన విషయం. దేశంలో చక్కెర ఉత్పత్తి సాధించవలసిన తరుణంలో వ్యవసాయ ఖర్చులు పెరిగి రైతాంగము యిబ్బంది పడుచుండగా, మిల్లు యజమానులకు మాత్రం విపరీత లాభాలు చేకూర్చిపెట్టే ప్రభుత్వ విధానం సమూలంగా మారాలి. ఉన్నచోట కు. 100/- లు కనీస ధరగా మిల్లు యజమానులు చెల్లించేటట్లు చూడాలి. కొనుగోలుదారు ప్రయోజనాలు కాపాడటానికి వారు చక్కెర రవాణా. సంబంధించి పూర్తి కంట్రోలును విరమించడం అవసరం, ఇప్పుడయినా ప్రభుత్వానికి వివేకోదయం అవుతుందని ఆశిద్దాం. చెరకు ఉత్పత్తిదారులు, చక్కెర కొనుగోలుదారులు ఈ విషయంలో ప్రభుత్వంపై తీవ్రమైన ఆందోళన తీసుకురావడం అవసరం.

### 200 మందితో ప్రదర్శన

కూరెళ్ళ గ్రామంలో యువజనసంఘం అధ్వర్యాన

రామన్నపేట, జనవరి 4

బంగ్లాదేశ్ విజయోత్సవం సందర్భంగా నల్గొండజిల్లా రామన్నపేట తాలూకా కూరెళ్ళ గ్రామంలో స్థానిక యువజన సంఘ అధ్వర్యాన డిసెంబరు 26 వ తేదీన 200మందితో ప్రదర్శన జరిగింది.

ప్రదర్శకులు డప్పులు, కొమ్ము వాయిద్యాలతో పూరేగింపు జరుపుతూ వినాదాలిచ్చారు. స్థానిక యువజన సంఘ నాయకులు శ్రీయుతులు కె. నర్సయ్య, ఎస్ వెంకటనారాయణ, ఏ. బోయయ్య, టి. సుదర్శన్, కె. యస్ గిరి, కె. బాలరాజు ప్రదర్శనకు నాయకత్వం వహించారు. తదనంతరం ప్రదర్శకులు యువజన సమాఖ్య కార్యాలయం ముందుకు చేరారు. జిల్లా కమ్యూనిస్టుసమితి కార్యవర్గ సభ్యులు శ్రీ డి. సత్తిరెడ్డి యువజన సభకాన్ని ఎగురవేసి కార్యాలయానికి ప్రారంభోత్సవం చేశారు. తర్వాత జరిగిన సమావేశంలో శ్రీ వై. సత్తిరెడ్డి బంగ్లాదేశ్ అవతరణ గురించి వివరించారు. అనంతరం ప్రదేశ్ యువజన సమాఖ్య కార్యవర్గ సభ్యులు శ్రీ వి. సోములు భారత్ - సోవియట్ మైత్రి ఒప్పందం ప్రాముఖ్యతను, నేటి యువజనం కర్తవ్యాలను వివరించారు

### యువజనసంఘం ప్రదర్శన

రామన్నపేట, జనవరి 4

బంగ్లాదేశ్ విజయోత్సవం సందర్భంగా నల్గొండజిల్లా రామన్నపేట తాలూకా కూరెళ్ళ గ్రామంలో స్థానిక యువజన సంఘ అధ్వర్యాన డిసెంబరు 26 వ తేదీన 200మందితో ప్రదర్శన జరిగింది.

ప్రదర్శకులు డప్పులు, కొమ్ము వాయిద్యాలతో పూరేగింపు జరుపుతూ వినాదాలిచ్చారు. స్థానిక యువజన సంఘ నాయకులు శ్రీయుతులు కె. నర్సయ్య, ఎస్ వెంకటనారాయణ, ఏ. బోయయ్య, టి. సుదర్శన్, కె. యస్ గిరి, కె. బాలరాజు ప్రదర్శనకు నాయకత్వం వహించారు. తదనంతరం ప్రదర్శకులు యువజన సమాఖ్య కార్యాలయం ముందుకు చేరారు. జిల్లా కమ్యూనిస్టుసమితి కార్యవర్గ సభ్యులు శ్రీ డి. సత్తిరెడ్డి యువజన సభకాన్ని ఎగురవేసి కార్యాలయానికి ప్రారంభోత్సవం చేశారు. తర్వాత జరిగిన సమావేశంలో శ్రీ వై. సత్తిరెడ్డి బంగ్లాదేశ్ అవతరణ గురించి వివరించారు. అనంతరం ప్రదేశ్ యువజన సమాఖ్య కార్యవర్గ సభ్యులు శ్రీ వి. సోములు భారత్ - సోవియట్ మైత్రి ఒప్పందం ప్రాముఖ్యతను, నేటి యువజనం కర్తవ్యాలను వివరించారు

# విద్యార్థి సమాఖ్య విజయం

## ఒంగోలు కాలేజి విద్యార్థి సంఘ ఎన్నికల్లో

ఒంగోలు, జనవరి 4

ఒంగోలు పి. ఎస్. ఆర్. శర్మ కళాశాలలో డిసెంబరు 31 వ జరిగిన విద్యార్థి సంఘ ఎన్నికల్లో విద్యార్థి ఫెడరేషన్ అభ్యర్థులు పూర్ణ విజయం సాధించారు. మొత్తం 21 సీట్లలో 18 సీట్లు విద్యార్థి ఫెడరేషన్‌వారు గెల్చుకున్నారు.

మిగిలిన మూడు సీట్లలో ఒక ఇండిపెండెంటు అభ్యర్థి, ఒక కాంగ్రెసు అభ్యర్థి గెలిచారు, మరో సీటు డ్రా లో కాంగ్రెసు అభ్యర్థికి పోయింది.

అధ్యక్షులుగా శ్రీ డి. వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులుగా శ్రీ హనుమంతరావు, కార్యదర్శిగా శ్రీ కె. శ్రీహరి, సహాయ కార్యదర్శులుగా శ్రీ డి. నాగేశ్వరరావు శ్రీ వి. చంద్రశేఖర్ ఎన్నికయ్యారు.

### 'హైకో' వస్త్ర విక్రయ శాల ప్రారంభోత్సవం

చీరాల, జనవరి 4

హైదరాబాద్ కేంద్ర చేనేత సహకార సంఘం లిమిటెడ్ హైదరాబాద్ వారి 43 వ బ్రాంచికి చీరాలలోని మెయిన్‌బజారులో ఈ నెల 1 న ఒంగోలు జిల్లా కలెక్టరు శ్రీ కె. చంద్రయ్య ప్రారంభోత్సవం చేశారు.

ఈ సందర్భంగా కార్పొరేషన్ చైర్మన్ శ్రీ అక్కిం కోటయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో వరంగల్ మార్కెటింగ్ జోనల్ ఆఫీసరు శ్రీ ఎస్. వెంకటస్వామి ఈ సంస్థ కార్యక్రమాలను వివరించారు.

అసిస్టెంట్ జోనల్ ఆఫీసరు శ్రీ ఎస్ మల్లయ్య వందన సమర్పణతో సమావేశం ముగిసింది.

# రాజమండ్రి వార్తలు

(విశాలాంధ్ర విలేకరి)

### మార్క్సిస్టుపార్టీ విచ్ఛిన్న వైఖరికి చెంపపెట్టు

రాజమండ్రి, జనవరి 4

తూర్పుగోదావరి జిల్లా ప్రెస్‌వర్కర్స్ యూనియన్ 17 వ వార్షిక మహాసభ డిసెంబరు 26 వ తేదీన రాజమండ్రిలో జరిగిన సందర్భంగా మాటిన కార్యవర్గం ఎన్నిక సమయంలో శ్రీ లంక పేద అప్పారావు పానెల్ ప్రవేశ పెట్టారు. మార్క్సిస్టు పార్టీకి చెందిన శ్రీ కర్ర హరనాథ్ వేరొక పానెల్ ప్రవేశ పెట్టారు.

సభాధ్యక్షులు శ్రీ బలిపెట్టి అప్పారావు రెండు పానెల్లును ఓటింగుకు పెడుతుండగా, మార్క్సిస్టువారికి చెందిన 11 మంది మహాసభ నుండి వెళ్ళిపోయారు. మహాసభకు వచ్చిన ప్రతినిధులు 100 మంది.

రాష్ట్రయూనియన్ కార్యదర్శి శ్రీ జోగారావు మహాసభ కొనసాగుతుండగా రాజమండ్రిలోనే వుండి, యీ విధంగా మహాసభ ఇచ్ఛినట్లుతెలిస్తూంది మార్క్సిస్టు పార్టీ ఆనుయాయి యు ప్రెస్ వర్కర్స్ యూనియన్‌ని వారిస్వంత స్థలం, టి. యు. కి అనుబంధంగా వేయాలని గత రెండు సంవత్సరాలుగా ప్రయత్నం కొనసాగిస్తూనేవున్నారు. ఈ మహాసభలో ఆకర్షకాంశం జరిపించవత్సరి అనిపించారు, కాని వారి ఆశలు అడియాసలు కావడంతో, వారికి ఎక్కడలేని కోపం వచ్చింది.

ప్రధానంగా వారు గుంటూరులో జరగబోయే రాష్ట్ర మహాసభకు దీనిని నాందీ ప్రస్తావనగా భావిస్తున్నారు.

ఏది ఏమైనా రాజమండ్రి ప్రెస్‌కార్మికులు మార్క్సిస్టుపార్టీ వారి ఎత్తుగడలను చిత్తు చేసి, ఎ.ఐ.టి.యు.సి. పట్ల తమకుగల అభిమానం విశ్వాసాన్ని స్పష్టంగా రుజువు చేశారు.

అనంతరం శ్రీ అప్పారావు ప్రవేశ పెట్టిన పానెల్‌ను ఏకగ్రీవంగా ఆమోదించారు.

### పాల్ చౌక్ వ్యవహారం

ముఖ్యమంత్రి ఆదేశం మేరకు డి. ఆర్. వో. దర్యాప్తు

"పాల్‌చౌక్" మన స్థానిక ప్రైవేటు హోటల్ యజమానులకు ఇవ్వాలంటూ రాజమండ్రి మున్సిపాలిటీ అధికారవర్గం చేసిన తీర్మానాన్ని రాజమండ్రి ప్రజానీకం వ్యతిరేకించిన అంశాన్ని పురస్కరించుకుని, ముఖ్యమంత్రి ఆ సమస్యపై పరిశీలన జరిపి రిపోర్టు సంపాలని ఆదేశించిన సందర్భంగా తూర్పు గోదావరిజిల్లా డిప్యూటీ అసిస్టెంట్ శ్రీ స్వామినాథన్, స్థానిక సబ్ కలెక్టరు ఉజ్జాలకాంతారావు విస్తృత పరిశీలన జరిపి వారిచ్చిన నివేదికను పరిశీలించి వివిధ పార్టీలు, ప్రముఖుల అభిప్రాయాలను సేకరించారు.

ఈ సందర్భంగా పాల్‌చౌక్‌లో "జాతీయ ఉద్యమ చిహ్నంగా పాల్‌చౌక్‌ని కాపాడాలి" "పాల్‌చౌక్‌ని ప్రైవేటు వ్యక్తులకు లీజుకి ఇవ్వరాదు, ప్రజారోగ్యం దృష్ట్యా పాల్‌చౌక్‌ని కాపాడాలి అన్న వినాదాలుగల అట్టలతో అలంకరించారు.

పాల్‌చౌక్‌ని అన్యాక్రాంతం చేయరాదని కోరడానికి అఖిలపక్ష కమిటీ నాయకులు కమ్యూనిస్టుపార్టీ, కాంగ్రెసుపార్టీ, కాంగ్రెస్ (సోషలిస్టు) పోరం, పట్టణ యువజన సమాఖ్య, ఆంధ్రకేసరి యువజన సమితి, జనసంఘం, మార్క్సిస్టుపార్టీ, సోషలిస్టు పార్టీ, జిల్లా లేబర్ యూనియన్, రిక్షా డ్రైవర్స్ యూనియన్ నాయకులు పలువురు పురప్రముఖులూ, ప్రజలూ సుమారు వెయ్యి మంది పాల్‌చౌక్‌ని పరిశీలించడానికి వచ్చిన డి. ఆర్. ఓ. కి మెమొరాండాలు సమర్పించారు.

మెమొరాండాలు సమర్పించిన ప్రముఖులలో శ్రీయుతులు డా॥ ఎ.వి. నాగేశ్వరరావు, కానూనపల్లి రామకృష్ణయ్య, శ్రీ చిట్టూరి ప్రభాకరచౌదరి, జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ ముళ్ళపూడి సూర్యనారాయణ, ఎ. వి. రమణయ్య, జాతీయవాది పాలకోడేటి సూర్యప్రకాశరావు నాయకులు వున్నారు.

### కాంగ్రెసు ముఠా తగవులు

ఈ సందర్భంగా కాంగ్రెసు నాయకులు శ్రీ మేదూరి సత్యనారాయణ ఒక ప్రకటన చేస్తూ వారిచౌకని నిమిత్తం దరఖాస్తుచేసిన హోటల్ ప్రొప్రైటర్లలో ఒకరైన శ్రీ ఎ. సి. వై. రెడ్డి తనకు తానుగా రూ. వాక్ నిమిత్తం అప్లికేషను పెట్టలేదనీ, ముదిసి పరి చైర్మన్ శ్రీ పోతుల వీరభద్రరావు చెప్పి అప్లికేషన్ పెట్టిందారని, చెప్పారని ఈవిధంగా స్వార్థం కోసం ఏ పని చేయడానికైనా వెనుదీయని వారున్నారని తెలిపారు.

పాల్‌చౌక్‌ని ప్రైవేటు హోటల్ వారికివ్వాలని తీర్మానం చేసిన అధికార పార్టీ మున్సిపల్ చైర్మన్‌గానీ, కౌన్సిలర్లు గానీ దర్యాప్తు సమయంలో వచ్చి వివరాలని చెప్పే ధైర్యం లేకపోవడం గమనార్హం.

### ఐ. యల్. టి. డి. బ్రాంచి వార్షికోత్సవం

ఆంధ్రప్రదేశ్ ఐ. యల్. టి. డి. వర్కర్స్ యూనియన్ రాజమండ్రి బ్రాంచి వార్షిక సభ డిసెంబరు 29వ తేదీన కొ ఆపరేటివ్ క్రెడిట్ సొసైటి ఆఫీసులో యూనియన్ అధ్యక్షులు శ్రీ చిట్టూరి ప్రభాకరచౌదరి అధ్యక్షతన జరిగింది.

మొదట కమిటీ సభ్యులు షేక్ మస్తాన్ మరణానికి సంతాపం వెలిబుచ్చుతూ తీర్మానించారు.

యూనియన్ కార్యకలాపాలపై కార్యదర్శి శ్రీ కప్పల చిట్టి, శ్రీ సి. హెచ్. దేవదానం నివేదికలిచ్చారు.

శ్రీ ప్రభాకరచౌదరి దేశంలో ఇటీవల జరుగుతున్న రాజకీయ, ఆర్థిక, రాజ్యాంగ మార్పులను వివరించి, ఈ దశలో కార్మికవర్గం చైతన్యవంతంగా బాధ్యతాయుతంగా తన పాత్రను నిర్వహించాలని చెప్పారు.

జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ ముళ్ళపూడి సూర్యనారాయణ "కార్మికవర్గ రాజ్యస్థాపనను ధ్యేయంగా పెట్టుకున్న కమ్యూనిస్టుపార్టీ కార్మికవర్గంలో చేస్తున్న కృషిని వివరించారు.

సూతన కమిటీకి అధ్యక్షులు శ్రీ చిట్టూరి ప్రభాకరచౌదరి, ఉపాధ్యక్షులు శ్రీ ఎహెచ్. దేవదానం, శ్రీ నాగళ్ళరాజు, శ్రీమతి అల్లాడ నారాయణమ్మ, కార్యదర్శి శ్రీ కప్పల చిట్టిరాజు, సహాయ కార్యదర్శులు శ్రీ మల్లెపూడి వీరవెంకట్రావు, శ్రీమతి ఇమ్మంది అప్పాయమ్మ, కోశాధికారి శ్రీ దారి బాలరాజు, మరో 26 మంది కమిటీసభ్యులను ఎన్నుకున్నారు.

# నర్సాపురం వార్తలు

(విశాలాంధ్ర విలేకరి)

### పేదల ఇళ్ళపట్టాల కిచ్చేత మున్సిపల్ అధికారులచే

నర్సాపురం, జనవరి 4

పశ్చిమ గోదావరిజిల్లా నర్సాపురం 18 వ వార్డులో "మందిబైలు" అనే గయాన భూమిలో పేదలు గత 4 సం॥ నుండి ఇళ్ళు వేసుకొని కాపురం వుంటున్నారు. ఇళ్ళ వద్ద ఎవరూ లేని సమయంలో నర్సాపురం మున్సిపల్ సిబ్బంది వచ్చి కొన్ని ఇళ్లకు పీకి వేసి, కలప మున్సిపల్ ట్రాక్టరుపై వేసుకొని పట్టుకుపోయారు.

పిదుపు ఇదే విధంగా ఈ ఇళ్ళను పీకివేయడానికి మున్సిపాల్టీ అధికారులు పూనుకోగా, రెవిన్యూ అధికారులకు తెలియజేయడం జరిగింది.

పట్టణానికి చివర భాగంలో గోతులతో వల్లంగా వున్న ఈ స్థలాన్ని నివాసయోగ్యంగా చేసుకొని ఇళ్ళు వేసుకొనని ఇదివరలో అనేకసార్లు రెవిన్యూ అధికారులు ఇళ్ళు లేని వారికి చెప్పారు.

టౌనికి వెలుపల స్మశానం ఎక్కువ ఎకరాకి అడంకం లేని ఈ స్థలంలో సుమారు 15 కుటుంబాల వారు జీవిస్తున్నారు. తమకు నర్సాపురం మున్సిపాల్టీ నుండి రక్షణ కల్పించ వలసిందిగా ప్రభుత్వాధికారులకు పిటిషన్ పెట్టారు.

### ఎరువుల బ్లాక్‌మార్కెటు

పశ్చిమ గోదావరిజిల్లా నర్సాపురం తాలూకాలో ఎరువుల బ్లాక్‌మార్కెట్టులో విపరీతమైన హెచ్చుధరలకు అమ్ముతున్నారు. రు. 60/- వుండే అమోనియా సల్ఫేటు బస్తా రు. 100 లు, రు. 43 లకు అమ్మవలసిన యూరియా బస్తా రు. 55 లకు అమ్ముతున్నారు. రైతులు ఎరువుల వర్తకులని అడిగితే అసలు సరుకులేదని సమాధానం చెబుతూ వున్నారు.

బస్తా రు. 33లు జరిడుగల ఫాస్ఫేట్ బస్తా రు. 30 లు జరిడుగల కాల్షియం కలుపుతున్నట్లు, మరి కొన్ని రకాల ఎరువుల్లో ఇసుక కూడా కలుపుతున్నందుకు రైతులు ఆందోళన చెందుతున్నారు.

ఎరువుల సంపజీని పటిష్టం చేయడానికి, నగం ప్రైవేటు వర్తకులకు, నగం మార్కెటింగు ఫెడరేషన్‌కి ఇచ్చినందున, ఈ అనర్థాలు జరుగుతున్నవని. ధరలు పెంచి కత్తిచేస్తున్న వారిపై రక్షణ చట్టాన్ని అమలుజరపాలని ఇక్కడి ప్రజలు కోరుతూ వున్నారు.

### వెంప నక్సలైట్ల కేసుకొట్టివేత

పశ్చిమ గోదావరి జిల్లా నర్సాపురం తాలూకా వెంప గ్రామంలోని అడవి ఇంజరాయి 1969 లో నక్సలైట్లు ఆయుధాలు, ఎర్రజెండాలతో వచ్చి ఆక్రమించారని 40 మందిపై కేసు పెట్టారు. నర్సాపురం సెస్సన్ జడ్జి మెజస్ట్రేటు విచారణ జరిపి నందితులు నిర్దోషులని తీర్పు చెప్పారు.

నర్సాపురం సబ్‌కలెక్టరుకోర్టులో పెట్టబడిన క్రిమినల్ కేసు కూడా ఇదివరలో కొట్టి వేయబడింది.

నిందితుల తరపున శ్రీ అక్కంశెట్టి వెంకటేశ్వరరావు వాదించారు.

# మున్సిపల్ హైస్కూళ్ళ విద్యార్థుల సమస్యలు

## — విజయవాడలో సాగుతున్న సమ్మె

గాంధీజీ మున్సిపల్ హైస్కూల్ విద్యార్థులు డిసెంబరు 20 నుండి సమ్మె చేయుచున్నారు. పట్టణంలోని మిగిలిన మునిసిపల్ హైస్కూల్స్ విద్యార్థినీ విద్యార్థులు 30వ తేదీనసమ్మెలో చేరినారు. గతంలో అనేక సార్లు కృష్ణలంకలో వి. ఎ. ఎస్. యస్. ఆర్. యమ్. హెచ్. హెచ్. స్కూలు విద్యార్థినీ విద్యార్థులు నెలల తరబడి సమ్మెలుచేసినారు. మున్సిపల్ ఆఫీసుకు, చైర్మన్‌కు, కమీషనర్‌కు విన్నవి చేసినారు. అయినప్పటికి వారి కోర్కెలు పూర్తిగా పరిష్కరించబడలేదు. పరిష్కరిస్తారో, లేదో కూడా తెలియదు.

### ఉపాధ్యాయుల కొరత

పాఠశాలలు ప్రారంభించి 6 నెలలు అయినప్పటికీ అనేక పాఠశాలలలో ఉపాధ్యాయుల కొరతవల్ల కొన్ని తరగతులు విద్యార్థులకు కొన్ని పద్యములు ప్రారంభించి బడలేదు. ఉదాహరణకు మార్చి రెండవ వారములో ఎన్నికపరీక్షలను హాజరుకావలసిన గాంధీజీ మునిసిపల్ స్కూలులోని 7వ తరగతి విద్యార్థులకు హిందీ యింతవరకు ప్రారంభించ బడలేదు. గాంధీజీ మున్సిపల్ హైస్కూలులో ఉపాధ్యాయుల కొరత అలాగుండగా వున్న ఉపాధ్యాయులలో కొందరు సక్రమంగా తరగతులకు ప్రయోగములు చేయించుచుగాని, చేసి చూపించుచుగాని జరుగుచలేదు. గ్రంథాలయములు లేవు. సుంచిసీటివసతిలేదు టిపిన్‌షెడ్లు, సైకిల్ షెడ్లు, లెట్రిన్‌లు కనుపించవు

పాఠశాలలో 'ప్రోగ్రెస్ రిపోర్టు ప

విశాలాంధ్ర

1972 జనవరి 5 బుధవారం

# ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమా? అయ్యవార్లంగారి సత్రమా?

వచ్చే ఆర్థిక సంవత్సరం నుండి రాష్ట్రాలకు రిజర్వు బ్యాంకు నుండి ఓవర్ డ్రాఫ్ట్ సౌకర్యాలను నిలిపివేస్తున్నామని కేంద్ర ప్రణాళిక మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం తెలియజేశారు. విదేశీ సహాయం తగ్గిపోయిన దృష్ట్యా నాల్గవ ప్రణాళిక అవసరాలను, వ్యయాన్ని దృష్టిలో పెట్టుకొని యీచర్య తీసుకుంటున్నట్లు ఆయన తెలియజేశారు

ఆంధ్ర ప్రదేశ్ ఆర్థిక శాఖామంత్రి శ్రీ ఆనగాని భగవంతరావు ఇటీవల రాష్ట్ర ఆర్థిక పరిస్థితి గురించి వివరిస్తూ రాష్ట్ర ప్రభుత్వం రు. 60 కోట్లు ఓవర్ డ్రాఫ్టు తీసుకున్నదనీ, మార్చి నెలాఖరుకు మరో రు. 15 కోట్లు అవసరం కాగలవనీ కాగా ఈ మొత్తం ఓవర్ డ్రాఫ్టునుమార్చి నెలాఖరుకుచెల్లించవలసి ఉన్నదనీ తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం కొత్త అభివృద్ధి కార్యక్రమాలకు ఏమీ సహాయం చేయలేదనీ. స్థానిక సంస్థలు తమ తమ ప్రాంతాలలో నిర్వహించే కార్యక్రమాలను, పనులను తామే చూసుకోవలసి ఉంటుందని అన్నారు.

24 సంవత్సరాలు ఏకచ్ఛత్రాధిపత్యంగా పాగిన కాంగ్రెస్ పాలనలో రాష్ట్రం ఎంత ఒడిదుడుకులను ఎదుర్కోవలసిన స్థితిలో ఉన్నదో దీనిని బట్టి నగ్నంగా బైట పడుతూంది.

ఇటీవల కొన్ని సంవత్సరాలుగా మున్సిపాలిటీలకు, పంచాయతీ సమితులకు యివ్వవలసిన విద్యా గ్రాంట్లు, ఆరోగ్యం-పారిశుద్ధ్యాలకు యివ్వవలసిన గ్రాంట్లు సైతం ప్రభుత్వం యివ్వలేక పోతూంది. నెలలతరబడి ఉపాధ్యాయులకు జీతాల బట్వాడా లేక నానా అగచాట్లు పడుతున్నారు. ప్రజారోగ్య కార్యక్రమాలు పూర్తిగా వెనుక బడిపోయి ఆంధ్రప్రదేశ్ పట్టణాలలో అంటు వ్యాధులుఅనారోగ్యం హెచ్చిపోతున్నాయి ఇతర ప్రజానర్వీసుల పరిస్థితి కూడా అలాగే ఉంది. ఇక అభివృద్ధి కార్యక్రమాల సంగతి అసలు చెప్పనేఅక్కరలేదు. మధ్యరకం - చిన్నరకం ఇరిగేషన్ ప్రాజెక్టులు, పూర్తిగా వెనుకబడి పోయాయి.

అంటే ఒక్కమాటలో ఆంధ్రప్రదేశ్ ఆర్థిక పరిస్థితి 'అప్పు చేసి పప్పుకూడు' తినే నామెతగాను, అప్పులు తీర్చడం కోసం అప్పులుచేస్తూ ఎప్పుడూ ఖాళీగాఉండే అయ్యవార్లంగారి సత్రాల్లువలెనూ ఉంది.

ఆంధ్రప్రదేశ్ రుణభారంతో కృంగిపోతూంది. 1959-60లో రు. 184. 52 కోట్లున్న రుణభారం 1971-72 నాటికి రు. 737. 61 కోట్లకు పెరిగింది. ఇందులో కేంద్ర ప్రభుత్వంనుండి తెచ్చిన అప్పులే రు. 578 62 కోట్లున్నాయి.

రాష్ట్రంయొక్క పరిస్థితి యీ అప్పులను, అప్పులకు వడ్డీలను తీర్చడంతోనే సరిపోతోంది. 1971-72 సంవత్సరం రాష్ట్ర బడ్జెట్ ద్వారా మొత్తం రు 513 కోట్లు వ్యయంచేసే అధికారం లభిస్తే అందులో పాత అప్పులు తీర్చడానికే రు. 136 కోట్లు పోయింది.

1971 - 72 సంవత్సరానికి కేంద్రంనుండి తెచ్చిన అప్పు రు. 60 96 కోట్లుకాగా అందులో పాతఅప్పులు తీర్చడానికి 41.27 కోట్లు పోయింది. నికరంగా చేతికి వచ్చింది రు. 19. 69 కోట్లు మాత్రమే. అందుచే నిరంతరం రిజర్వు బ్యాంకు నుండి ఓవర్ డ్రాఫ్టులు తేవడంతోనే నిత్యవారీ ఖర్చులు పెట్టవలసివస్తున్నది.

ఆంధ్రప్రదేశ్ ఆర్థిక పరిస్థితి ఇంత దివాళాకోరుగా ఉండటానికి కేంద్రంనుండి ఆంధ్రకు న్యాయంగా రావలసిన పన్నుల వాటాను రాబట్టుకొనే సత్తాలేకపోవడం. అంతకంటే ముఖ్యంగా రాష్ట్ర ఆదాయవనరులను పెంచడానికి విప్లవాత్మకమైన పద్ధతులు చేపట్టలేకపోవడం ప్రధాన కారణాలు

ఇతర రాష్ట్రాలతో పోల్చిచూస్తే కేంద్రంనుండి ఎక్సైజ్ పన్నులు, రాబడిపన్నులు, ఎస్టేట్ డ్యూటీ, రైల్వే ప్రయాణాల పన్నులు మొదలయిన వాటిలో ఆంధ్ర ప్రభుత్వవాటా చాలా తక్కువగా ఉంది 1970-71లో కేంద్రపన్నులనుండి వాటాగా తమిళనాడు రు. 49 06 కోట్లు, మధ్య ప్రదేశ్ రు. 52 05 కోట్లు పొందితే ఆంధ్రప్రదేశ్‌కు లభించింది రు. 40 93 కోట్లుమాత్రమే

పొగాకు పన్నుద్వారా కేంద్రానికి లభించుతున్న దాదాపు రు.150కోట్ల ఎక్సైజ్ పన్నులో ఎక్కువభాగం మన రాష్ట్రంనుండే లభించుతూంది. ఇందులో ఎక్కువవాటారాబట్టుకోవచ్చు. పశ్చిమ బెంగాల్ తన జనపనార ద్వారా కేంద్రానికి లభించే పన్నుల్లో ఎక్కువశాతం రాబట్టుకో గల్గుతూంది. అదేవిధంగా రాష్ట్రంలో అభివృద్ధి ప్రణాళికలకు ప్రభుత్వరంగంలో పరిశ్రమలకు యితర రాష్ట్రాలతో పోల్చిచూస్తే. ఆంధ్రప్రదేశ్ కడపంక్తిలోనే ఉంచబడుతూంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ అసమర్థత, చేతకానితనమే కేంద్ర పన్నులనుండి మరింత హెచ్చు వాటా తెచ్చుకోలేక పోవడానికి కారణం.

వ్యవసాయరంగంలో ఎంతో కొంత ముందున్న ఆంధ్రప్రదేశ్‌లో వృద్ధిక్రమానుగతంగా వ్యవసాయాదాయపు పన్నుద్వారా రాష్ట్ర ఆదాయాన్ని గణనీయంగా పెంచడానికి అవకాశం ఉంది. కాని గ్రామీణ సంపన్నవర్గాలమీద భారం మోపడానికి కాంగ్రెస్ ప్రభుత్వం సంసిద్ధం కావడంలేదు. అదేవిధంగా సంపన్న వర్గాలపై ఆదాయపు పన్ను, అధికలాభాల పన్నులు విధించటంలో వారినుండి పన్ను బకాయిలు వసూలుచేయడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్దిష్ట చర్యలు తీసుకోవడంలేదు.

సాహసోపేతమైన ఆర్థిక, ద్రవ్యవిధానాలు అవలంబించకుండా, మౌలిక ఆర్థిక, సామాజిక మార్పులు తీసుకొని రాకుండా రాష్ట్ర ప్రస్తుత విషమపరిస్థితి తొలుగుతుందనుకోవడం భ్రమ.

# చక్కెర ధరలు - ప్రభుత్వ వైఖరి

త్రాగాదార్యులుగారు ఏమి చేస్తున్నారంటే ఒలకబోసినది ఎత్తుపెంటున్నారన్నది ఒక సామెత. కాని వంటదార ఉత్పత్తి, పంపకం విషయంలో కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న విధానం అక్షరాలా ఆదార్యులగారి వని లాగానే వుంది.

చక్కెర ఉత్పత్తి దేశంలో బాగా పెరిగి గోదాములలో నిల్వలు పేరుకుపోయాయని. చక్కెర విరుదల లేనందున రైతులకు చెరుకు బకాయిలు చెల్లింపలేకుండా వున్నామని. చక్కెరధరలు స్వేచ్ఛా మార్కెటులో కంట్రోలు రేటుకన్నా తగ్గాయని, చక్కెర మిల్లు యజమానులు ఒకవేవిధంగా కాకిగోలచేయడం, కేంద్ర ప్రభుత్వం తరువాత రాగల పరిణామాలను గమనించకుండా చక్కెర రవాణా పంపకం, ధరలపై గల కంట్రోలును 1971 మే మాసంలో రద్దుచేయడం జరిగింది. చక్కెరపైకంట్రోళ్ళు రద్దయినంమాత్రాన తమదార్యతమరిచిపోయిని, మార్కెటులో చక్కెరధరలు పెరిగి వాడకందాదు ఇప్పుంది పడకుండా లాసు మార్జిన్ మని ఆరోజున మిల్లు యజమానులు తియ్యని కబుర్లు చెప్పారు.

మిల్లు యజమానుల మాటలు నీటిలో మూటగట్టిన వంగి ఎవరికి తెలియదు. చక్కెరపై కంట్రోళ్లు ఎత్తివేయడంతో పాటు ఎక్సైజు పన్నును తగ్గించడం జరిగింది. 1971-72 సీజనులో ఉత్పత్తి అయ్యే చక్కెరపై మరికొన్ని ఎక్సైజు రాయితీలు ప్రకటించబడ్డాయి. ఇంతటితో తమ దార్యత తీరిపోలేదు ప్రభుత్వం. కాబినటణలో ఏమి జరిగిందో కంట్రోళ్ళు రద్దుదాకు కిలోటాలు ధరలు 170/- రూపాయలు. చిల్లరగా 1.80 నుంచి 1.85 పైసల వరకు వుంది, ఈ ధరలు క్రమంగా పెరగనారంభించాయి. డిసెంబరు నాటికి కిలోటాలు ధర 220 వరకు పెరిగింది; చిల్లరధర కిలో 2.30 రూపాయలకు చేరింది.

పాకిస్తాన్ మన దేశంపై యుద్ధం ప్రారంభించడం, అత్యయిక పరిస్థితి ఏర్పడటంతో చక్కెరధరలు బాగా పెరగనారంభించాయి. కిలోటాలు ధర ఈ నాడు 250 రూపాయలకు చేరింది. చిల్లర ధర కిలో 2.80 నుంచి 2.70 పైసల వరకు పెరిగింది.

## చవక దుకాణాల ద్వారా పంపకం

అత్యయిక పరిస్థితి ఏర్పడి. చక్కెర ధరలు బాగా పెరిగిన కారణంగా కేంద్ర ప్రభుత్వం చక్కెర మిల్లు యజమానులతో చర్చలు జరిపింది. చౌక దుకాణాల ద్వారా కిలో 2 రూపాయలకు పప్పులు చెయడానికి గాను చక్కెర ఉత్పత్తిలో 60 వంతును ప్రభుత్వానికి యివ్వటానికి యజమానులు అంగీకరించారట. జనవరి 1 వ తేదీ నుండి చౌక దుకాణాల ద్వారా కిలో 2 రూపాయలకు చక్కెర పంపకం చేయబడుతుందని కేంద్ర ఆహార, వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహమ్మద్ యిటీవలనే ప్రకటించారు.

కిటుంబ సభ్యుల సంఖ్యను బట్టి గుర్తు కార్డులు పంచి, వాటి ఆధారంపై చౌక దుకాణాల ద్వారా చక్కెర కంట్రోలు ధరకు పప్పులు చేయబడుతుందని, అయితే ఇట్టి కార్డులు తయారుగావడానికి కాలం. పట్టి రోజులు పట్టవచ్చునని రాష్ట్రపతిపాలన శాఖ మంత్రి శ్రీ పల్లా సుబ్బారాయుడు ప్రకటించారు.

నెలకు రు. 200. లకు పైగా వేతనం వున్న కుటుంబాలకు నెలకు ఒక్కొక్క వక్కునికి 2 కిలోల వంతున 20 కిలోలకు మించకుండానూ, అంతకు తక్కువ వేతనమున్న కుటుంబాలకు ఒక్కొక్కరికి ఒక కిలో వంతున 10 కిలోలకు మించకుండానూ పప్పులు చేయబడుతుందని ఆ ప్రకటనలో తెలియజేశారు. చక్కెర పంపకం చౌక దుకాణాల ద్వారానూ సహకార సంఘాలు, సూపరిబజార్లు ద్వారానూ జరుగుతుందని మంత్రి తెలియజేశారు.

ప్రభుత్వానికి స్వాధీనం చెయడానికి అంగీకరించిన

**శ్రీ వై. వి. కృష్ణారావు**

(వ్రదేశ్ రైతుసంఘ అధ్యక్షులు)

60 వంతులు పోను మిగతా 40 వంతులు చక్కెర ఉత్పత్తి మిల్లు యజమానులు తమ యిష్టం వచ్చిన దరకు స్వేచ్ఛగా అమ్ముతూకోవచ్చును. ఈ పెట్టుబడులు పూర్ ఉన్నందుం అత్యయిక పరిస్థితి కొనసాగేవరకే వుంటుంది. పాకిస్తాన్‌తో యుద్ధం అయిపోయింది. మిల్లు యజమానులు ఎంతవరకు ఈ అగ్రిమెంటును పాటిస్తారో తెలియదు.

స్వేచ్ఛా మార్కెటులో మిల్లు యజమానులు చక్కెరను ఎధరకు అమ్ముతారు అనే విషయాన్ని భవిష్యత్తుకు వదిలిన, చౌక దుకాణాల ద్వారానే కిలో రు 2 రూపాయల అమ్మకాన్నమాట. ఎందవారపై కంట్రోలు ఎత్తివేసిన వదిలింగా కొనుగోలుదారు ఎక్కువ దరకు చెల్లించుకోవలసి వచ్చింది. చౌక దుకాణాలద్వారా అమ్మే ధర కూడా కంట్రోలు ఎత్తివేసినానున్న ధర కంటే కిలోకు 15 నుంచి 20 పైసలు ఎక్కువ.

## అరకొర చర్య లెందుకు?

చక్కెర ధరలను మరు యజమానులు ధాగా పెంచేస్తున్న విషయం స్పష్టమైనప్పుడు చక్కెర పంపకం, రవాణాపైన, దుంపైన పూర్తి కంట్రోలును విధించకుండా కేంద్రప్రభుత్వం వెనుతీసుకొంటున్న చర్యలకు అర్థంలేదు. దేశంలో చక్కెర ఉత్పత్తి పడిపోయింది. 1969-70 లో చక్కెర ఉత్పత్తి 4.8 లక్షల టన్నులు. కాగా 70-71 లో 38 లక్షల టన్నులు మాత్రమే. 71-72 లో ఉత్పత్తి 35 లక్షల టన్నులే వుంటుందని అంచనా వేస్తున్నారు.

## దేశంలో వాడకం

దేశంలో చక్కెర వాడకం బాగా పెరిగింది. 71.72 లో దేశంలోని అవసరాలు 42 లక్షల టన్నులు వుంటుందని అంచనావేస్తున్నారు. లోగడవున్న చక్కెర నిల్వలు బాగా తగ్గిపోయాయి. ఈ ఏడాది వివరకు 8 లక్షల టన్నుల నిల్వలే వుంటాయి. ఈ కారణంగానే విదేశాలకు ఇంతకుముందు సంవత్సరాలలో చేస్తున్న ఎగుమతులను 3½ లక్షల టన్నులకు తగ్గించడానికి ప్రభుత్వం నిర్ణయించింది. అయినా దేశంలో చక్కెరనిల్వలు తరిగిపోవడం, ఉత్పత్తి తగ్గిపోవడం, వాడకం అనుదినమూ పెరుగుతూ వుండటంవల్ల మార్కెటులో చక్కెర ధరలను మిల్లర్లు పెంచే అవకాశం ఎక్కువగా వుంది.

## చెరుకు ధరలు

చక్కెర ధరలు బాగా పెరిగి పోతున్నా, వాటిని అరికట్టడానికి తగిన చర్యలను తీసుకొని ప్రభుత్వం, పోనీ, పెరిగిన ధరలతో వచ్చిన మిల్లు లాభాలలో చెరుకు ఉత్పత్తి దారులకు న్యాయమైన భాగం అందేటట్లు చేయడానికి తగిన చర్యలనుకూడా తీసుకొనడం లేదు. నిల్వల ధరలు పెరిగి వున్నాయి. అందువారి ఫ్యాక్టరీలు టన్నుకు 110 రూపాయల వరకు చెల్లిస్తున్నారు. చక్కెర ఉత్పత్తి పెరుగవలసిన అవసరం ఎంతైనా వుంది. ఈ పరిస్థితులలో క్వింటాలు చెరకు నకు రు 10 లు కనిష్ట ధరగా నిర్ణయించాలని చెరకు ఉత్పత్తిదార్ల సంఘాలు, యీ విషయంలో అన్ని రకాల ప్రయత్నాలు కోరాయి. కాని ప్రభుత్వం కనిష్ట ధర క్వింటాలుకు 7.37 రూపాయలు మాత్రమే నిర్ణయించి, మిల్లు యజమానులు ఇంతకన్నా ఎక్కువ ధరకే ముడిసరుకులను కొనవచ్చునని ప్రకటించింది. రైతాంగ ప్రయోజనాలను ప్రభుత్వం గాలికి వదిలి మిల్లు యజమానుల స్వార్థానికి రైతాంగాన్ని వదలడం జరిగింది.

ఎంతో ఆందోళన తమవారి కొన్ని రాష్ట్రాలలో మిల్లర్లు ఎక్కువ ధర యివ్వడానికి అంగీకరించారు. ఉత్తరప్రదేశ్ పశ్చిమ భాగంలో క్వింటాలుకు 9 రూపాయలు, మహారాష్ట్రలో 11 రూపాయలు పంకాబులో 8 రూపాయలు యివ్వడానికి మిల్లు యజమానులు అంగీకరించారు. మరికొన్ని రాష్ట్రాలలో కూడా ఈవిధంగానే అగ్రిమెంట్లు జరిగాయి. ఒరిస్సా, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు రాష్ట్రాలలో మిల్లు యజమానులు, ఉత్పత్తి దార్లు మధ్య ఇంత వరకు ఎటువంటి అంగీకారం కుదరలేదు. ఏమైనా క్వింటాలుకు రు. 8 50 కి తగ్గకుండా రైతులకు యివ్వవలసిందేనని, కాబు కృషి చేస్తున్నామని వ్యవసాయశాఖ అలీ అహమ్మద్ దీనంబరు 22 న తేదీన లోక్‌సభలో ధర్నుకు జవాబు యిస్తూ తెలియజేశారు. సహకార చక్కెర ఫ్యాక్టరీలు

(మిగతా 3 వ పేజీలో)

# ఏరియాకమ్యూనిస్టు పార్టీ జనరల్ బాడీలు

## గన్నవరం తాలూకాలో

గన్నవరం, జనవరి 1

కృష్ణాజిల్లా గన్నవరం తాలూకా ముస్తాబాద ఏరియా కమ్యూనిస్టుపార్టీ సభ్యుల సానుభూతిపరుల సమావేశం గత నెల 29 వ తేదీన ముస్తాబాదలో జరిగింది. శ్రీ బత్తారి వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించారు. 3 గ్రామాల నుండి 150 మంది హాజరైనారు.

గన్నవరం జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ గొంది వెంకటేశ్వరరావు కమ్యూనిస్టుపార్టీ సీనుకొన్న వంధా సరియైనదని దుడువు అయినట్లు పేర్కొన్నారు.

తమిళనాడు రాష్ట్రకమ్యూనిస్టుపార్టీ నాయకులు శ్రీ దానరి నారాయణరావు ప్రసంగిస్తూ, కమ్యూనిస్టు పక్షమంలో వచ్చిన అభిప్రాయభేదాలను గురించి వివరించారు. అంతర్జాతీయంగా చైనా తీసుకున్న వైఖరి వలన ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమానికి ఎలా నష్టం కలిగిందీ వివరించారు భారతదేశంలో మార్క్సిస్టుపార్టీ కమ్యూనిస్టు ఉద్యమానికి ఎలా ద్రోహం చేసిందీ శ్రీ దానరి వివరించారు.

## గొల్లనపల్లి ఏరియా జనరల్ బాడీ

గన్నవరం తాలూకా గొల్లనపల్లి ఏరియా కమ్యూనిస్టుపార్టీ సభ్యుల సానుభూతిపరుల సమావేశం గొల్లనపల్లిలో గత నెల 23 వ తేదీ జరిగింది. శ్రీ పెద్ది వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించారు. 4 గ్రామాల నుండి 50 మంది సభ్యులు సమావేశానికి హాజరైనారు.

గన్నవరం జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ గొంది వెంకటేశ్వరరావు భారత-పాక్ యుద్ధ పరిస్థితి గురించి యుద్ధ సమయంలో కమ్యూనిస్టుపార్టీ వైఖరి, మార్క్సిస్టుపార్టీ తప్పును అవగాహన గురించి వివరించారు.

తాలూకా వ్యవసాయ కార్మిక సంఘాధ్యక్షులు శ్రీ కట్టెపోగరావు సులేమాన్ వ్యవసాయ కార్మికసంఘ నిర్మాణాన్ని పటిష్ఠపరంతం చేయాలని కోరారు.

## రాజుపాకలు ఏరియా

చింతపల్లి, జనవరి

విశాఖ జిల్లా చింతపల్లి తాలూకా రాజుపాకలు ఏరియా కమ్యూనిస్టు పార్టీ సభ్యుల సమావేశం గత నెల 19 వ తేదీన పెదబండ గ్రామంలో జరిగింది. శ్రీ బొబ్బిలి పిడుదొర అధ్యక్షతవహించారు.

చింతపల్లి జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ పాగిన నీరన్న వడాల్, సహాయ కార్యదర్శి శ్రీ మామిడి చంద్రరావు సమావేశంలో పాల్గొన్నారు.

ఈ ప్రాంతంలో ఇంతకుముందు కమ్యూనిస్టుపార్టీ పట్టులేదు. అయితే ఈ సంవత్సరం 3. మంది పార్టీ సభ్యత్వం స్వీకరించారు.

ఈ ప్రాంత కమ్యూనిస్టు పార్టీకి కార్యదర్శిగా శ్రీ వంపాన పోటూజీ సహాయ కార్యదర్శిగా శ్రీ పెగే చిన్నబ్బాయి, ఎన్నికైనారు.

200 రైతుసంఘ సభ్యత్వం చేర్పించడం జరిగింది.

## విక్రాంపురంలో కాఖా నిర్మాణం

శ్రీకాకుళం, జనవరి 3

శ్రీకాకుళం జిల్లా పార్వతీపురం తాలూకా విక్రాంపురంలో కమ్యూనిస్టుపార్టీ కాఖా ఏర్పడింది. శ్రీ కె. కె. శ్రీధరన్ కాఖా కార్యదర్శిగా ఎన్నికయ్యారు.

## చంద్రంపేటలో

చంద్రంపేటలో నూతనంగా కమ్యూనిస్టు పార్టీ కాఖా ఏర్పడింది. కమ్యూనిస్టు నాయకులు శ్రీ యస్. రామదేవరెడ్డి పై సమావేశానికి హాజరయారు.

# తలమంచి అటవీబంజర్లు వెంటనే పట్టాలు యివ్వాలి

## కోవూరు తాలూకా తహసీల్‌దారు వద్దకు ఆక్రమణదార్ల రాయబారం

నెల్లూరు, జనవరి 3

నెల్లూరుజిల్లా తలమంచి అటవీ బీటుకు నుండి విడగొట్టిన భూములకు వెంటనే పట్టాలివ్వాలని దాదాపు 60 మంది ఆక్రమణదారులు కోవూరు తాలూకా తహసీల్‌దారు వద్దకు రాయబారం వెళ్ళారు. జిల్లా కమ్యూనిస్టుసమితి సహాయకార్యదర్శి శ్రీ యం. చిదంబరం నాయకత్వం వహించారు.

నెల్లూరుజిల్లా తలమంచి అటవీ బీటుకు అటవీ నుండి విడగొట్టి పేద ప్రజలకు పట్టాలు కివ్వాలని తాలూకాలం నుండి అందోళన జరుగుతూంది.

భూ పోరాటం సంవర్షంగా సాగుతున్నదికి వచ్చి అటవీ బీటుకు అలమంచి, మరికొన్ని గ్రామాల వ్యవసాయ కార్మికులు కొన్ని వందల ఎకరాలను ఆక్రమించారు. తదుపరి ఆ భూమిని ఫారెస్టు నుండి వేరు గొట్టడం జరిగింది.

ఈ భూమికి ఆక్రమణదారులు పట్టాలు మంజూరు చేయాలని తహసీల్‌దారుకు దరఖాస్తులు పెట్టుకొన్నారు. కాని పట్టాలు మంజూరు కాలేదు.

డిసెంబరు 30 వ తేదీన 250 మంది ఆక్రమణదారుల తరపున యీ రాయబారం చేయడం జరిగింది.

ఈ రాయబార వర్గంలో శ్రీ జి. శేషు రామిరెడ్డి, యితర కమ్యూనిస్టు నాయకులు పాల్గొన్నారు.

తహసీల్‌దారు వివరాలు విని న్యాయం కలుగ జేస్తానని చెప్పారు.

## గ్రంథాలయ అభివృద్ధికి చర్యలు

### కొత్త ప్రభుత్వమే తీసుకుంటుందని మంత్రి వెల్లడి

గుంటూరు, జనవరి 3

ఎన్నికల తర్వాత ఏర్పడే కొత్త మంత్రివర్గమే ప్రభుత్వ ప్రాంతీయ గ్రంథాలయ అభివృద్ధికి చర్యలు తీసుకుంటుందనీ, యీరోగా ఎట్టి చర్యలు తీసుకోడం సాధ్యం కాదనీ ఆర్థిక మంత్రి శ్రీ ఆనగాని భగవంతరావు యిక్కడ చెప్పారు

ప్రభుత్వ ప్రాంతీయ గ్రంథాలయంలో డిసెంబరు 30 వ తేదీన జరిగిన సభలో మంత్రికి యిచ్చిన పన్నాన సభ్యులకి పై విధంగా సమాధానం చెప్పారు.

గ్రంథాలయ అధ్యక్షుడు మండవ తిరపురు పై మెమొరాండం యిచ్చారు.

శ్రీ జూపూడి యజ్ఞనారాయణ (ఎం. ఎల్. సి.)సభకు అధ్యక్షత వహించారు. ప్రాంతీయ లైబ్రరీలో గ్రంథాలను విస్తరించ చెయ్యాలని, అందుకు, బాలల, మహిళా విభాగాలను ఏర్పాటు చెయ్యాలని అందుకు ప్రత్యేక భవనం కట్టించాలని మెమొరాండంలో విజ్ఞప్తి చేశారు. ఉదయం 8 గంటలనుండి రాత్రి 8 గంటల వరకు గ్రంథాలయం పనిచేసేందుకు వీలుగా గ్రంథాలయ సిబ్బందిని పెంచవలసినదిగా విజ్ఞప్తి చేశారు.

గ్రంథాలయంలో పనిచేసే కలుగుండ్లైబ్రేరియన్ల వేతనాలను పునర్నిర్ణయించవలసిందిగా శ్రీ మన్నవ గిరిధరరావు (ఎం. ఎల్. సి.) విజ్ఞప్తి చేశారు ఇంకా ఎలుపును ప్రసంగించారు.

## యువభారతి ఆవిష్కరణ

అంతకుముందు మన్నవ గిరిధరరావు వ్రాసిన యువభారతి పుస్తకాన్ని భగవంతరావు ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా జరిగిన సభకు శ్రీ శేళ్ళ కృష్ణమ్మ అధ్యక్షత వహించారు.

పి. గన్నవరం హైస్కూలులో రేడియో ఎన్నాటుకుగాను పి. డబ్ల్యు. డి. ఆఫీసింటి ఇంజనీరు శ్రీ ఆర్. సుబ్బారావు రు 25 విరాళం ఇచ్చారు. ఇటీవల హైస్కూలులో జరిగిన ఒక ఉత్సవ సందర్భంగా ఆయన పై విధంగా ప్రకటించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ ఎం. వి. సుబ్బారావు కృతజ్ఞత తెలిపారు.

(వి. వి.)

## బ్యాంకింగ్ పరిశ్రమ జాతీయ కరణకై డిమాండ్

తాడేపల్లిగూడెం, జనవరి 4

భారతదేశ ఆర్థిక వ్యవస్థ సత్వర అభివృద్ధికి, బ్యాంకింగ్ పరిశ్రమలో సమతులనం నిర్వర్తించుటకు దేశంలోని అన్ని బ్యాంకులను, పబ్లిక్‌రూపకం ఎస్బీఐ బ్యాంకులను జాతీయం చేయవలసిందిగా ఆంధ్ర బ్యాంక్ ఎంప్లాయీస్ యూనియన్ సర్వసభ్య సమావేశం డిమాండ్ చేసింది.

స్వతంత్ర బంగ్లాదేశ్ అవతరణ పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ, పాక్‌దురాక్రమణ యుద్ధంలో చనిపోయిన జవాన్లకు తోటి సంతాపం అర్పించింది

అమెరికా, చైనాలు సమ్మక్కై పాకిస్తాన్ దురాక్రమణను బలపరిచినందుకు సమావేశం ఖండించింది.

సోవియట్ యూనియన్, అదేవిధంగా సోషలిస్టు దేశాలు బంగ్లాదేశ్ విముక్తి పోరాటానికి, భారతదేశానికి సంపూర్ణ సహకారం అందజేసినందుకు అభినందనలు తెలియజేసింది.

పై సర్వసభ్య సమావేశం డిసెంబరు 31 వ తేదీన తాడేపల్లిగూడెంలో జరిగింది.

మారిన కార్యవర్గానికి శ్రీయుతులు ఆర్. వి. నరసింహారావు అధ్యక్షులుగా, డి. రామచారావు, జె. వెంకటేశ్వరావు, వి. హనుమంతరావు ఉపాధ్యక్షులుగా, డి. కృష్ణమూర్తి ప్రధానకార్యదర్శిగా, డి. యస్. నరసింహారావు, వి. శ్రీహరి రావు, టి. ప్రకాశరావు సహాయ కార్యదర్శులుగా, కె మాధవరావు కోశాధికారిగా, పి. యస్. శాస్త్రి సహాయ కోశాధికారిగా, మరో 13 మంది కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.

# లేఖలు

## కరణం చట్టు విరుద్ధ చర్యలు

మహాశయా!

పశ్చిమగోదావరిజిల్లా చింతలపూడి తాలూకా టి. నర్సాపురం గ్రామకరణీకం చేస్తున్న శ్రీ దాట్లాతి వీరరాఘవోపాలరావు అనేక చట్టవిరుద్ధ చర్యలద్వారా ప్రజలను, ప్రభుత్వాన్ని మోసగిస్తున్నట్లు తెలుస్తోంది.

టి. నర్సాపురం కిరాను వుప్పేరుగ్రామ హరిజనులు దాదాపు 40 సం॥రాల నుండి సాగు చేసుకొని జీవిస్తున్న ప్రభుత్వ బంజరు భూమిని, వారి పేర వక్రమంగా పాగులు వ్రాయక తీసివేయడం. తాలూకా కృంగ వృక్షం నుండి వచ్చిన వారి పేర వినామీ పట్టాలు సృష్టించుటకు చేసిన ప్రయత్నాలను ప్రజా సంఘాలద్వారా జిల్లా కలెక్టరు దృష్టికి తీసుకువచ్చి అరికట్టడం జరిగింది. అయినా యిప్పటికి అనేక మంది స్థానిక హరిజనులు పట్టాలు పొందకుండా గ్రామ కరణం అనేక అడ్డంకులు కల్పిస్తున్నాడు.

టి. నర్సాపురం గ్రామంలో అనేకమంది పేదలు నివశిస్తున్నా వారికి పట్టాలు యివ్వకుండా. యితర గ్రామస్థుల పేరతోనూ, తన బంధువుల పేరతోనూ సుమారు 150 ఎకరాల ప్రభుత్వ బంజరు భూములకు వినామీ పట్టాలు సృష్టించాడు.

టి. నర్సాపురం గ్రామంలోని పి. డబ్ల్యు. డి టాంకును వుత్తర దిశలో వున్న ప్రభుత్వ బంజరు భూమిలో వివందలాది తాడి చెట్లకు, చెట్ల ఫీజు కట్టించకుండా పట్టాలు యిస్తాంని, ఆ భూములోని తాడిచెట్ల ఫీజును పట్టాదారుల నుండి తాను వసూలు చేసుకున్నాడు.

టి. నర్సాపురంకిరాను, రుద్రకోట, రాజగూడెం, మేకలదాసు పాడుబడి క్రింద పాడుకాబడుతున్న 30 ఎకరాల పరిసాగును, వుప్పేరు ఉప్పుచెరువు పాడుబట్టు క్రింద సాగుకాబడుచున్న 20 ఎకరాల పరిసాగును, వాకలపూడి లోని తన స్వంత చెరువు పాడుబడి క్రింద సాగవుచున్న 10 ఎకరాలను యీ సంవత్సరం అరంగుంలో సాగు చెయ్యకుండా ప్రభుత్వాన్ని మోసం చేసి, పాసుదార్ల నుండి తాను లబ్ధి పొందుచున్నాడు.

ఈ విధంగా తన చెరసని అధికారాన్ని దుర్వినియోగపరచి టి. నర్సాపురం గ్రామ కరణం యిటు ప్రజలనూ, అటు ప్రభుత్వాన్ని అనేక అక్రమ, అడ్డ పద్ధతుల ద్వారా దగా, మోసం చేస్తున్నాడు.

కావున పై గ్రామ కరణాన్ని తక్షణం సస్పెండ్ చేసి, విచారణ జరిపి తగినవిధంగా శిక్షించ వలసిందిగానూ, వినామీ పట్టాలను రద్దుచేసి, గ్రామంలోని పేదలకు పట్టాలు యిస్తేందవలసిందిగానూ ప్రభుత్వాన్ని కోరుతున్నాము.

ఇట్లు

కంచన కాశీవిశ్వనాథరావు

కార్యదర్శి చింతలపూడి తాలూకా

కమ్యూనిస్టు సమితి

దేవరపల్లి రామారావు

తాలూకా రైతుసంఘం,

## కోనసీమలో శతాధికవృద్ధుల సమాచార సేకరణ

అంబాజీపేట, జనవరి 4

జాతీయ లెక్కల సేకరణ అధికారి శ్రీ టి. వేదాంతం ఇటీవల తూర్పు గోదావరిజిల్లా కోనసీమ ప్రాంతంలో పర్యటించి శతాధిక వృద్ధులను కొందరిని కలుసుకొని వారిజీవన విధానం, దీర్ఘాయుర్దాయంపై ఆ వృద్ధుల అభిప్రాయాలను సేకరించారు. ఈ మాదిరి జాతీయసేకరణలో వ్యక్తులను కలుసుకొని వివరాలు సేకరణ చేయడం ఇదే ప్రథమమని అయన చెప్పారు.

శ్రీ వి. గోపాలరావు (సెన్సస్ రీజినల్ డిప్యూటీ డైరెక్టరు). శ్రీ పి. వెంకటేశ్వర (అమలాపురం వి. డి. వా.). శ్రీ ఎం. సూర్యనారాయణ(అమలాపురం తహశీల్దార్) వేదాంతం వెంట పర్యటనలో వెళ్లారు. (వి. వి.)

## కట్టమంచి రామలింగారెడ్డి కళాశాల రజతోత్సవం

ఏలూరు, జనవరి 4

వి. ఆర్. ఆర్. కళాశాల రజతోత్సవ సందర్భాన్ని పురస్కరించుకుని కళాశాల విద్యార్థిసంఘ సంగీత, నాటక కమిటీ యీ వారంలో అంతర్ కళాశాల సంగీత, నాటక పోటీలను నిర్వహించింది. ఆంధ్రా యూనివర్శిటీకి అనుబంధించబడిన అనేక కళాశాలల తరపున విద్యార్థులు ఈ పోటీలో పాల్గొన్నారు. పట్టణ ప్రజల ఆసక్తితో ప్రదర్శనకు హాజరైన

# సింప్సన్ మేనేజిమెంట్ స్వాధీనంకై డిమాండ్

## ఎ. ఐ. టి. యు. సి కార్యదర్శి శ్రీ సతీష్ లూంబా ప్రకటన

న్యూఢిల్లీ, జనవరి 3

సింప్సన్ గ్రూపు కంపెనీల కార్మిక విభాగంలో కేంద్రం జోక్యం చేసుకోవాలని. అవసరమైతే మేనేజిమెంటును స్వాధీనం చేసుకోవాలని అఖిలభారత ట్రేడ్‌యూనియన్ కాంగ్రెసు కార్యదర్శి శ్రీ సతీష్ లూంబా నేడిక్కడ డిమాండ్ చేశారు.

కేంద్ర కార్మిక మంత్రి శ్రీ ఆర్. కె. ఖాడిల్కర్‌ను కలుసుకొని ఆయనపై విధంగా తెలిపారు.

### కేంద్రంచే పరిశీలన?

సింప్సన్ గ్రూప్ కంపెనీల కార్మికుల సమ్మె సమస్యను కేంద్రప్రభుత్వం పరిశీలిస్తున్నదని తెలుస్తున్నది.

న్యాయమైన పరిష్కారాన్ని సాధించడానికు జోక్యం చేసుకోవలసిందిగా ప్రధాన మంత్రిని. కేంద్రకార్మికశాఖమంత్రిని ఎ.ఐ.టి.యు.సి., ఐ.ఎన్.టి.యు.సి., యు.టి.యు.సి. నాయకులు కోరారు.

తమిళనాడు రాష్ట్రంలో ట్రేడ్‌యూనియన్ కార్యకలాపాలను అణచివేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం తన యంత్రాంగాన్ని వినియోగిస్తున్నదని ఎ. ఐ. టి. యు. సి, ఐ. ఎన్. టి. యు. సి కేంద్ర ప్రభుత్వానికి తెలిపినట్టు భావించబడుతున్నది.

### తమిళనాడు కాంగ్రెసు తోడ్పాటు

మద్రాసు, జనవరి 3

సింప్సన్ గ్రూప్ కార్మికుల పోరాటాన్ని బలపరుస్తూ తమిళనాడు కాంగ్రెసు అడ్‌హాక్ కమిటీ నేడొక నిర్ణయం చేసింది.

కాంగ్రెసుముఖ్యులు శ్రీ సి. సుబ్రహ్మణ్యం, శ్రీ మోహన కుమారమంగళం తమిళనాడు ముఖ్య మంత్రి సి. పారిశ్రామిక మంత్రి సి కలుసుకొనవలసి వున్నది. అయితే యీరోజు నాయుకులు వరకు కలుసుకొనలేదు. శ్రీ సుబ్రహ్మణ్యం నేటి సాయంత్రం ఢిల్లీ బయలుదేరి వెళ్ళారు.

అడ్‌హాక్ కమిటీ సమావేశానికి కేంద్ర మంత్రులు లేకపోవడం సమావేశమయ్యారు.

ట్రేడ్‌యూనియన్ల సంయుక్త కార్యాచరణ కమిటీ ప్రతిపాదనల్ని రెండు కలుసుకొనేందుకు గవర్నరు అంగీకరించారని కార్యాచరణ కమిటీ కన్వీనర్ శ్రీ ఎన్. ఎం. మణివర్మ నేటి రాత్రి వెల్లడించారు.

కేంద్రం వెంటనే జోక్యం చేసుకోవాలని విజ్ఞప్తిచేస్తూ ఐ.యన్. టి. యు. సి. ప్రధాన కార్యదర్శి శ్రీ జి. రామానుజం నేటి రాత్రి ఒక ప్రకటన చేశారు.

సింప్సన్ గ్రూపు కంపెనీల యాజమాన్యాన్ని స్వాధీనం చేసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

సింప్సన్ కార్మికుల సమస్యలో వెంటనే జోక్యం చేసుకోవలసిందిగా విజ్ఞప్తిచేస్తూ ఏ. ఐ. టి. యు ప్రధాన కార్యదర్శి శ్రీ సి. రామమూర్తి ప్రధాన మంత్రికి కేంద్ర మంత్రి శ్రీ ఖాడిల్కర్‌కు టెలిగ్రామ్‌లు పంపారు.

# పోలీసు దాష్టీకంపై న్యాయవిచారణ

## సింప్సన్ గ్రూప్ కంపెనీల వాయకుని డిమాండ్

మద్రాసు, జనవరి 2

సింప్సన్ కార్మికులపై నిన్న యాక్కడి పోలీసులు జరిపిన అమానుష లాఠీఛార్జి, బాష్పవాయు ప్రయోగంపై న్యాయవిచారణ జరపాలని సింప్సన్ గ్రూపుల కంపెనీలకు చెందిన కార్మిక సంఘాల సంయుక్త కార్యాచరణ కమిటీ కన్వీనర్ శ్రీ ఎన్. ఎం. మణివర్మా నేడు యాక్కడ డిమాండ్ చేశారు.

సందర్భాలలో ప్రజలను పోలీసులు విచక్షణా రహితంగా లాఠీఛార్జి చేసి గాయపడిన చాలా మందిని లారీలలో ఎక్కడికో తీసుకపోయారని ఆయన అన్నారు.

### కరుణానిధి వింతవాదన

దేశంలో అత్యవసర పరిస్థితి వున్న సమయంలో రాష్ట్ర వ్యవహారాల్లో కేంద్ర మంత్రులు అనవసరంగా జోక్యం చేసుకుంటున్నారని సింప్సన్ కార్మికుల సమ్మెపై ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధి నేడు ఒక పత్రికా ప్రకటన చేశారు.

సింప్సన్ కార్మికుల సమస్య పరిష్కరించకపోతే కేంద్రం చూస్తూ ఊరుకోకూడదని సింప్సన్ కార్మికుల నుద్దేశిస్తూ శ్రీ కుమార మంగళమ్ ప్రభృతులు చేసిన ప్రసంగాన్ని ప్రస్తావిస్తూ ముఖ్యమంత్రి యీ విమర్శ చేశారు.

రాష్ట్రంలోని పరిస్థితిని అర్థం చేసుకోకుండా కేంద్ర నాయకులు మాట్లాడుతున్నారని ఆయన అన్నారు.

కావేరీ నదీజలాల వివాదం, సేలం ఉక్కు ఫ్యాక్టరీ, కోయంబత్తూరులో మూతపడిన మిల్లుల సమస్యలను కేంద్రం ఎంతవరకు పరిష్కరించిందో ప్రజలకు తెలుసునని ఆయన అన్నారు.

# బంగ్లా విముక్తి పోరాట విజయానికి ఉల్ బ్రిక్ జేజేలు

బెర్లిన్, జనవరి 3

"ఎన్నికయిన ప్రజా ప్రతినిధులను అధికారం చేపట్టకుండా ఇంగ్లాండేశ్ లోని సామ్రాజ్యవాద వ్యతిరేక జాతీయ విముక్తి పోరాటం భారీ కార్యక్షేత్రపై విజయం సాధించింది" అని తూర్పుజర్మనీ అధ్యక్షులు వాల్టర్ ఉల్‌బ్రిక్ట్ నేడు అన్నారు.

రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరికి ఆయన ఒక సందేశం పంపారు భారత ప్రభుత్వ చొరవవల్ల నే ఉపఖండంలో యుద్ధం ఆగింది. శాంతి, భద్రతలకోసమే భారత విదేశాంగ విధానం కృషి చేస్తున్నదని ఇది నిరూపించింది అని ఆయన ఆ సందేశంలో పేర్కొన్నారు.

బార్లిన్ జర్మన్ ప్రజాతంత్ర రిపబ్లిక్ పూర్తి సంపూర్ణతాన్ని ఆయన తెలిపారు.

# నిక్సన్ భారత వ్యతిరేక వెఖరి

న్యూయార్క్, జనవరి 3

అధ్యక్షుడు రిచర్డ్ నిక్సన్ భారత వ్యతిరేక కారణ సంహరాదారుడు హెన్రీ కిసింగర్ ఇటీవల చేసిన ప్రకటన పూర్తిగా ఆమోదయోగ్యమని అధ్యక్ష భవన రహస్య పత్రాలను ఉటంకిస్తూ వాషింగ్టన్ పోస్టు పత్రిక విలేకరి అండర్‌సన్ తెలియచేశారు.

పాకిస్తాన్ అనుకూల విధానాన్ని అనుసరించడమనేదిగా నిక్సన్ ఆదేశించడమే కాక భారత్‌కు వ్యతిరేకంగా గట్టి వైఖరి తీసుకొనేందుకు తన సహచరులను మందలించారని కూడా అండర్‌సన్ తెలియచేశారు.

భారత్-పాక్ యుద్ధ సమయంలో అధ్యక్ష సంహరాదారుడు హెన్రీ కిసింగర్ ఒక పత్రికా ప్రకటన చేస్తూ నిక్సన్ భారత్ వ్యతిరేకి కాదన్నారు. యుద్ధంపై అధ్యక్ష భవనంలో జరిగిన చర్చలకు సంబంధించిన రహస్య పత్రాలను అండర్‌సన్ బహిరంగ పరిచారు.

# బిటిన్‌కు మాల్టా హెచ్చరిక

## అండర్సన్ వెల్లడి

వాలెట్టా, జనవరి 3

నాటో ప్రయోజనాల దృష్ట్యా అవసరమయితే బ్రిటిష్ సైన్యాల సహాయాన్ని కోరుతామని మాల్టా ప్రధానమంత్రి డామింటన్ యీరోజు రాత్రి హెచ్చరించారు.

మాల్టాలో వున్న బ్రిటిష్ స్థావరాల వినియోగానికి ఎక్కువ మొత్తం చెల్లించడానికి బ్రిటిష్ సైన్యాలు తమ డబ్బాన్ని పదరిపెట్టాలని కోరుతూ ఇచ్చిన అల్టిమేటమ్‌ను ప్రస్తావిస్తూ, ప్రధానమంత్రి పై హెచ్చరిక చేశారు.

తమ ప్రభుత్వం అనుమతి లేనిదే మాల్టాలో బ్రిటిష్ సైన్యాలు వుండరాదని అన్నారు.

# బీహార్ జనసంఘ్‌చే దర్నాంగా ఉపఎన్నిక బహిష్కరణ

పాట్నా, జనవరి 3

విదేశ వాణిజ్య మంత్రి శ్రీ యల్. యన్. మిశ్రా పోటీ చేస్తున్న దర్నాంగా పార్లమెంటరీ నియోజకవర్గ ఉపఎన్నికను బహిష్కరించాలని బీహార్ జనసంఘ్ పార్లమెంటరీ బోర్డు నిర్ణయించింది.

రాష్ట్రంలో శాసనసభ ఎన్నికలలో పాటే దర్నాంగ ఎన్నికకూడా జరపాలని డిమాండ్ చేసింది.

ఇలా వుండగా ఉపఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థిని ఇలపరచాలని రాష్ట్ర పి.యస్.పి. పార్లమెంటరీ కమిటీ నిర్ణయించింది. జనవరి 30 వ తేదీన దర్నాంగా ఉపఎన్నిక పోలింగ్ జరుగనుంది.

# మహారాష్ట్ర ఎన్నికలలో 80 స్థానాలకు సోషలిస్టుపార్టీ పోటీ

పూనా, జనవరి 3

మహారాష్ట్ర శాసనసభ ఎన్నికలలో 80 స్థానాలకు సోషలిస్టుపార్టీ పోటీ చేయనున్నది

నిజ విషయమైన స్థానిక సమస్యలపై పెజెంట్, అండ్ వర్కర్స్‌పార్టీ, రిపబ్లికన్ పార్టీ (భోగేవర్గం)లతో దర్నాలు, ప్రచారం జరిపగలమని రాష్ట్ర సోషలిస్టుపార్టీ అధ్యక్షులు శ్రీ కిషోర్‌పాటిల్ చెప్పారు.

అయితే తమ స్వతంత్రతపైనే ఎన్నికల్లో పోరాడతామన్నారు. కాంగ్రెస్‌ను వ్యతిరేకించే వామపక్షాలన్నిటితోనూ సహకరిస్తామని, జనసంఘంతో పొత్తు సమస్య లేదని అన్నారు.

# మాటాడే పుస్తకం

## యుగోస్లావియా శాస్త్రజ్ఞుల ప్రతిభ

న్యూఢిల్లీ, జనవరి 3

అత్యంత సంక్లిష్టమైన 'బ్రెయిలీ' విద్యా విధానంతో కష్టపడుతున్న గ్రుడ్డివారికోసం యుగోస్లావియా శాస్త్రజ్ఞులు 'మాట్లాడే పుస్తకాన్ని' తయారు చేశారు.

కార్బన్ మేణా, సముఖ రచయితల గ్రంథాలు కూడా ధ్వని సంయుత పుస్తకాలుగా రూపొందించవచ్చు.

యుగోస్లావియా వార్తా సంస్థ టాంజుగ్ నేడు పై విషయం తెలిపింది.

సినిమా తెర్పులోకి శబ్దాన్ని ఎక్కించిన పద్ధతిలోనే ఈ పుస్తకంలోని గీతల్లోకికూడా శబ్దాన్ని ఎక్కించారు.

పుస్తకంలోని గీత (రేఖ) వరి మాదాన్నిబట్టి శబ్ద పరిణామం వుంటుంది.

పుస్తకంపైన మామూలు వేళ్ళు రూపంలో వుండే ఒక సాధనం వుంటుంది. ఆ సాధనాన్ని కదిలించగానే పుస్తకంలోని రేఖలు షోటో-ఎలెక్ట్రానిక్ పిక్చర్‌లోకి ట్రాన్స్‌మిట్ కావడతాయి. ఆ వెంటనే అవి శబ్దాలుగా వెలువడతాయి

# శత్రు విమానాలను కూలగొట్టిన జవాన్లకు సన్మానం

జామ్‌నగర్, జనవరి 3

యుద్ధ సమయంలో ఓఖా ప్రాంతంలో రెండు పాక్ విమానాలను కూలగొట్టిన ఇద్దరు జవాను బాబూ మాలీక్, నాయక్ దోండీ రామ్ బాన్వోర్‌కూ నేడిచ్చిన సన్మానం జరిపారు.

ఆ ఇద్దరికి ప్రభుత్వం పురస్కార అవార్డులు కూడా బహూకరించింది.

ఆ ఇద్దరు జవాన్లు జామ్‌నగర్ ఏర్ డిఫెన్స్ రెజిమెంట్‌కు చెందినవారే.

వారు పాక్‌కు చెందిన ఒక జాగ్వర్ జెట్‌ను, మరో సూపర్ సైబర్‌ను వెలకూల్చి వేశారు.

# నాగపూర్ మేయర్‌గా శ్రీ ముంలక్

నాగపూర్, జనవరి 3

నాగపూర్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ ముంలక్ నాగపూర్ మేయర్‌గా ఎన్నికయ్యారు.

అయనను రిపబ్లిన్‌పార్టీ (గ్రైక్వాడ్) సభ్యుడు. ఇండిపెండెంట్ సభ్యుడు బలపరిచారు.

భోగేవర్గ గ్రూపు రిపబ్లికన్ పార్టీకి చెందిన అభ్యర్థి శ్రీ హన్సరాజ్ గాజీభియే అయనతో పోటీ చేసి ఓడిపోయారు. శ్రీ ముంలక్‌కు 42 ఓట్లుగా, శ్రీ గాజీభియేకు 31 ఓట్లు వచ్చాయి. శ్రీ గాజీభియే అభ్యర్థిత్వాన్ని జనసంఘ్ బలపరచింది.

కాంగ్రెసుపార్టీ బలపరచిన ఇండిపెండెంటు సభ్యుడు శ్రీ బిందే నాగపూర్ డిప్యూటీ మేయర్‌గా ఎన్నికయ్యారు.

# లాంగ్ చెంగ్‌పై దేశభక్తి దళాల తీవ్ర దాడులు

వియంతియాన్, జనవరి 3

కిలుబొమ్మ ప్రభుత్వ సైనిక కేంద్రమైన లాంగ్ చెంగ్‌పై దేశభక్తి దళాలు నేడు దాడులను తీవ్రతరం చేశాయి. ఈ సైనిక కేంద్రం దేశభక్తి దళాల స్వాధీనం కావడం తప్పదని సైనిక వర్గాలు నేటిరాత్రి ఇక్కడ తెలియ చేశాయి.

లాంగ్ చెంగ్ సైనిక కేంద్రంలోని సైన్యాలన్నీ సమీప గ్రామాలకు, కొండప్రాంతాలకు వారిపోయాయి. అగ్గిలరీ యూనిట్లు మాత్రమే సైనిక కేంద్రంలో వున్నాయి.

దేశభక్తి దళాలు గురువారం జరిపిన దాడులలో లాంగ్ చెంగ్ సైనిక కేంద్రంలోని ఆయుధ నిల్వలన్నీ ధ్వంసమై పోయాయి.

ఈ స్థావరంలో దిగటంలో అమెరికా విమానాలు అనేక చిక్కులను ఎదుర్కొంటున్నాయి. లాంగ్ చెంగ్ విమానాశ్రయం రన్ వేను దేశభక్తి దళాలు ధ్వంసం చేశాయి.

# 80 స్థానాలకు స్వతంత్రపార్టీ పోటీ

## 100 స్థానాలకు జనసంఘ్ పోటీ

విజయవాడ, జనవరి 3

రాష్ట్ర శాసనసభ ఎన్నికలకు 70 నుండి 80 మంది అభ్యర్థులను స్వతంత్రపార్టీ పోటీ పెడ్తుంది.

తూర్పు గోదావరిజిల్లా పిఠాపురంలో స్వతంత్రపార్టీ నాయకులు శ్రీ గొట్టిపాటి నిన్న ఈ విషయం మాదన ప్రాయంగా తెలిపారు.

రాష్ట్ర జనసంఘ్ దాదాపు 100 స్థానాలకు పోటీ చేయనుంది. 80 నియోజక వర్గాలలో అభ్యర్థుల జాబితాను నేడు రాజమండ్రిలో సమావేశమయిన రాష్ట్ర జనసంఘ్ పార్లమెంటరీ బోర్డు తుదిరూపమిచ్చింది. రాష్ట్రంలో ఏ పార్టీతోనూ ఎలాంటి ఎన్నికల పొత్తు పెట్టుకోబోమని సమావేశం తెలిపింది.

# బంగ్లాదేశ్‌లో కొన్ని వార్తాపత్రికల స్వాధీనం

## తాత్కాలికఅధ్యక్షులు నజ్రుల్ ఇస్లాం ఉత్తర్వు

ఢాకా, జనవరి 3

బంగ్లాదేశ్‌లో కొన్ని వార్తా పత్రికలను స్వాధీనం చేసుకుంటూ తాత్కాలిక అధ్యక్షులు నజ్రుల్ ఇస్లాం నేడొక ఉత్తర్వును జారీచేశారు.

ఈ ఉత్తర్వు వలన ఎన్ని వార్తా పత్రికలు స్వాధీనం అవుతాయో యింకా తెలియరాలేదు

లాగడ పాకిస్తాన్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన నేషనల్ ప్రెస్ ట్రస్టు నడుపుతున్న వార్తా పత్రికలను, పాకిస్తానీ పాలకుల మిత్రుల పత్రికలను స్వాధీనం చేసుకోవచ్చునని ఢాకాలో ఊహిస్తున్నారు.

యజమానులు లేనిచోట్ల, వార్తాపత్రికల నడ్డి సక్రమమైన తర్వాత తీసుకోవలసిన చర్యలు వార్తా పత్రికలను నడుపడానికి ఒక నిర్వహణకమిటీ నియమించడానికి ఉత్తర్వులో అవకాశం కల్పించారు.

# నరోత్తమ రెడ్డి నియామకంలో రాజకీయాలు

## డాక్టర్ గౌడ్ విమర్శ

హైదరాబాద్, జనవరి 3

శ్రీ ఎన్. నరోత్తమరెడ్డిని ఉస్మానియా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్‌గా నియమించడం, రాజకీయ సంబంధమైన నియామకం తప్ప మరొకటి కాదని ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి సహాయ కార్యదర్శి డాక్టర్ రాజబహదూర్ గౌడ్ నేడిచ్చిన ఒక పత్రికా ప్రకటనలో విమర్శించారు.

రాజకీయ ప్రయోజనాలను సాధించుకొనేందుకు ఆయనను వైస్ ఛాన్సలర్‌గా నియమించడం జరిగిందని శ్రీ గౌడ్ తమ ప్రకటనలో పేర్కొన్నారు.

యూనివర్సిటీ వైస్-ఛాన్సలర్‌గా నియమించబడే వ్యక్తి విద్యారంగానికి మరియు విశ్వవిద్యాలయ వ్యవహారాలను నిర్వహించడానికి తగిన శక్తి సామర్థ్యాలు అవ్యక్తిని వుండాలని ఆయనతమ ప్రకటనలో పేర్కొన్నారు.

తమ రాజకీయ ప్రయోజనాల సాధన నిమిత్తం, విద్యార్థులలో రాజకీయ విభేదాలను శ్రీ నరోత్తమరెడ్డి సృష్టిస్తారని చెప్పేందుకు అవకాశాలున్నాయని, ఆయన ఆ పదవికి ఎంతమాత్రం అర్హుడు కాదని డాక్టర్ గౌడ్ అన్నారు. ప్రభుత్వం యూనివర్సిటీలో పనిచేసే విద్యావేత్తలను విస్మరించి, విద్యా సంబంధమైన పదవుల్లో రాజకీయ వ్యక్తులను నియమించిందని, ఈ నియామకాన్ని విద్యావేత్తలు, యూనివర్సిటీ సేనేటు సభ్యులు అందరూ వ్యతిరేకించి తిరాలని డాక్టర్ గౌడ్ తమ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

# భారత్ అధికారితో అమెరికా సెనెటర్ చర్చలు

న్యూఢిల్లీ, జనవరి 3

దక్షిణాసియాను సందర్శించిన అమెరికా సెనెట్ ఫారిన్ కమిటీ చైర్మన్ సెనెటర్ లివర్ట్ సెమింగ్టన్ ఈ రోజు భారత విదేశాంగ మంత్రిత్వశాఖ అధికారి శ్రీ జెన్కిన్‌తో చర్చలు జరిపారు.

# కార్ల దొంగతనం

హైదరాబాద్, జనవరి 4

జంటనగరాల్లో చిన్నకార్ల దొంగతనం ఉధృతం అయింది 8 కార్లు యింతవరకు పోయినట్లు ఫిర్యాదు చేయబడింది.

గత శుక్రవారం ఇసీరీబాగ్‌లో ఒక హెల్డుకారు పోయింది.

# డెరెకర తొలగింపు

న్యూఢిల్లీ, జనవరి 3

పాకిస్తాన్ ప్రభుత్వం చిన్న జాతీయం చేసిన 20 పారిశ్రామిక సంస్థలలోని 40 మంది డైరెక్టర్లను తొలగించడం జరిగిందని వి. వి. సి. రేడియో తెలిపింది.

# పాక్ పత్రికలపై ఆంక్షలు తొలగింపు

కరాచి, జనవరి 3

దేశంలో వున్న దుస్థితి పరిస్థితులకు లోబడి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఏమైనా రాయవచ్చునని పాకిస్తాన్ సమాచారశాఖ మంత్రి హఫీజ్ పిర్జాదా నేడు పాక్ పత్రికా సంపాదకులకు తెలియచేశారు.

గతంలో వున్న ప్రభుత్వాల మాదిరిగా తమ ప్రభుత్వం సంపాదకులకు సలహా లివ్వదని అన్నారు. ఎటువంటి సెన్సార్ షిప్ వుండదని తెలిపారు.

### సంస్కరణలపై భుట్టో ప్రకటన

అవినీతి, దారిద్ర్యం తొలగించేందుకు అన్ని రంగాలలో తమ ప్రభుత్వం సమగ్రమైన సంస్కరణల ప్రవేశపెడుతుందని పాకిస్తాన్ అధ్యక్షులు భుట్టో ప్రకటించారని పాకిస్తాన్ రేడియో ప్రసారం చేసింది.

# విజయవాడలో హైస్కూళ్ళ విద్యార్థుల సమ్మె కొనసాగింపు

విజయవాడ, జనవరి 3

మునిసిపల్ హైస్కూల్స్ విద్యార్థులపై కార్యాచరణ సమితి పరోక్షపిలుపుతో విద్యార్థి ఫెడరేషన్ కార్యాలయంలో సమావేశమయి సమ్మెను కొనసాగించడమని నిర్ణయించింది. తమ కోర్కెలను పరిష్కరించుకోనేంతవరకూ విద్యార్థులు సమ్మెను కొనసాగించుటకు నిశ్చయంగా వున్నారని విద్యార్థి నాయకులు తెలియజేశారు.

సమావేశమునకు గాంధీజీ మునిసిపల్ హైస్కూల్ యస్. పి. యల్. శ్రీసత్యవర్ధనరావు అధ్యక్షత వహించారు. సమావేశములో జిల్లావిద్యార్థి ఫెడరేషన్ అధ్యక్షుడు శ్రీకాంత్ గుడ్డి వెంకట నారాయణ మాట్లాడారు.

ఈ రోజున విద్యార్థులు కమిషనరు దిష్టిబొమ్మను తగలబెట్టారు. మున్సిపల్ ఆఫీసు ఎదుట తగులబెట్టారు.

ఎడ్యుకేషనల్ కమిషనర్ డౌన్. డౌన్, చైర్మన్ డౌన్. డౌన్. విద్యార్థి ఫెడరేషన్ జిందాబాద్, విద్యార్థుల కోర్కెలను వెంటనే పరిష్కరించాలి అని నినాదాలిచ్చారు.

ఉపాధ్యాయుల కొరత తీర్చాలి. ఉన్న ఉపాధ్యాయులచేత సక్రమంగా పనిచేయించాలి. అని ముఖ్యంగా విద్యార్థులు కోరుచున్నారు.

# మాలిక్‌పై విచారణ జరపరాదట!

## పాకిస్తాన్ విజ్ఞప్తి

న్యాయశాఖ సమితి, జనవరి 3

తూర్పు బెంగాల్ మాజీ గవర్నరు ఎ. యం. మాలిక్, యింకా సీనియర్ అధికారులపై ఇంగ్లాండ్ అధికారులు విచారణ జరపకుండా చూడవలసిందిగా న్యాయశాఖ సమితి ప్రధాన కార్యదర్శి వారీఫీమ్‌ను పాకిస్తాన్ కోరినట్టు నేడిక్కడ ప్రకటించారు.

డిసెంబరు 30 వ తేదీన పాకిస్తాన్ రాయబారి అగా షాహి రాసిన లేఖలో యీ విజ్ఞప్తిని చేయటం జరిగింది. విచారణ జరుగుతుందనే వుద్దేశ్యంతో తమ ప్రభుత్వం ఆందోళన చెందుతున్నదని అగా షాహి తెలియచేశారు.

# అమెరికా దళాలపై గెరిల్లాల దాడి

సైగాన్, జనవరి 4

సైగాన్‌కు 81 కి.మీ. దూరంలో అమెరికా గస్తీదళంపై విముక్తి దళాలున్న దాడి చేశాయి.

గాయపడిన సైనికులను తరలించేందుకు వచ్చిన నలుగు హెలికాప్టర్లనుకూడ ముక్తి యోధులు కాల్చివేశారు

ఈ సంఘటనలో అమెరికా సైనికుడు మరణించాడు. మరో 14 మంది గాయపడ్డారని అధికార ప్రతినిధి అన్నారు.

అమెరికా వదాతి గస్తీదళం విముక్తి యోధుల దాడికి అట్టుకొంటే పోవడంతో హెలికాప్టర్లు సహాయంగా వచ్చాయి.

# తెలిచ్చేరి అల్లరు

## విశ్వనాథన్ వివరణ

కొచ్చిన్, జనవరి 4

తెలిచ్చేరి అల్లర్లలో కాంగ్రెసు హస్తం వున్నదనడం పొల్లుమాటలు. నిజమైతే వారిపై క్రమశిక్షణా చర్యలు తీసుకుంటామని ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ విశ్వనాథన్ నేడిక్కడ చెప్పారు

ఈ విషయమై కన్నూర్ జిల్లా పార్టీ అధ్యక్షుడి నుండి తక్షణమే వివరణ కోరామని అన్నారు.

ఈ అల్లర్లకు కారణమయిందని మార్క్సిస్టువాదుల నాయకులు శ్రీ నంబ్యూదిరిపాడ్ చెప్తున్న "ఎజెన్సీ" వ్యవహారం వివరణ జరిపినపుడే నిజాలు విషయం వెల్లడవుతుందన్నారు.

హోం మంత్రి శ్రీ కరుణాకరన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేసే యోచన పార్టీలో లేదన్నారు. అల్లర్ల దృష్ట్యా రాజీనామా చేయాలని ఆయన కూడా అనుకోవడం లేదన్నారు.

న్యూఢిల్లీ, జనవరి 4

దేశ రక్షణ నిధికి గాను పార్లమెంటు సభ్యత్వ వేతనం, భత్యాలు నేడు ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీకి రు. 5 లక్షల చెక్కును సమర్పించారు.


తెలుపు ఆయింట్‌మెంట్
బి-టెక్స్
తామర, దురద, మరుపులను
బి-టెక్స్ తొలగిస్తుంది


# కోయంబత్తూర్ జైలుకు రజాకార్ల తరలింపు

కోయంబత్తూర్, జనవరి 3

దాదాపు 400 మంది బంగ్లాదేశ్‌లోని రజాకార్లను చిన్న ఇక్కడి సెంట్రల్‌జైల్లో వుంచారు.

ఈ వారం మరొక ప్రత్యేక రైల్లో 800 మందిని తీసుకురాగలరని తెలుస్తోంది.

ఇతర జైళ్ళ నుండి రజాకార్లను వెడుగా ఉంచుతారు. పశ్చిమబెంగాల్లో వివిధ జైళ్ళలో నిర్బంధించబడిన పేరుమోసిన పాకిస్తాన్ సైనికులను ఇప్పటికే కడలూరు జైలుకు తరలించారు.

# కృష్ణా బ్యారేజ్ వద్ద గుర్తు తెలియని శవం

(విశాలాంధ్ర విలేకరి)

విజయవాడ, జనవరి 4

కృష్ణాబ్యారేజి 30 నెంబరు షట్టరు మీద ఒక వ్యక్తి శవం తేలాడుతున్నది.

ఈ శవం కృష్ణానదిలో ఉత్తర దిశనుండి కొట్టుకొని వచ్చి షట్టర్ మీద నిలిచిపోయింది.

బ్యారేజి పై నుండి క్రిందకు చూస్తే దాదాపు 30 అడుగుల దూరానకూ మృతదేహం కన్పిస్తున్నది

నలుపు పాంట్లు ఇనప షట్టరుపైన బిల్డు పట్టుకుని వున్న యువకుని శవాన్ని దారినపోయేవారు చూస్తున్నారు. బ్యారేజి అధికారులుగాని, పోలీసులుగాని, ఆ శవాన్ని తొలగించడంగాని, దర్యాప్తు జరపడంగాని చేయకుండా వుండిపోయారు.

10 రోజులముందే యీ శవం యిలాగే పడివుంది





అమృతాంజనం
చప్పున పోగొడుతుంది!

తలనొప్పి జలుబులు వెలుతులు కండరాలనొప్పి - వీటిని చప్పున చల్లగా తగ్గించుకోండి. బాగా ఉన్న చోటుమీద అమృతాంజనం రాయండి వెంటనే గుణం కన్పిస్తుంది. 75 సంవత్సరాలపైగా ఇంటింటి దీపమై వెలుగుతోంది అమృతాంజనం! ఎప్పుడూ ఒక పిసా దగ్గర ఉంచుకోండి అమృతాంజనం ఆరాధించే పెద్ద సీసాలోనూ చిన్న డబ్బాలలోనూ దొరుకుతోంది

అమృతాంజనం 10 ఔషధాలు కలిసినది నొప్పులను జలుబులను చప్పున, చల్లగా తగ్గిస్తుంది

అమృతాంజన్ లిమిటెడ్ AM 5 4



MOSCOW NEWS
Weekly News-magazine
1-Year 4.50 2-Year 7.00 3-Year 9.00

SOVIET UNION
Illustrated Monthly
1-Year 7.00 2-Year 11.00 3-Year 14.00

SOVIET WOMAN
Monthly Magazine
1-Year 5.00 2-Year 7.00 3-Year 10.00

Sputnik
Monthly Digest
1-Year 30.00 2-Year 45.00 3-Year 60.00

Culture and LIFE
Cultural Monthly
1-Year 7.00 2-Year 11.00 3-Year 14.00

New TIMES
Political Weekly
1-Year 6.00 2-Year 9.00 3-Year 12.00

Soviet Film
Screen Monthly
1-Year 8.00 2-Year 12.00 3-Year 16.00

SOVIET LITERATURE
Literary Monthly
1-Year 7.00 2-Year 11.00 3-Year 14.00

FOREIGN TRADE
Monthly Trade Journal
1-Year 90.00 2-Year 165.00 3-Year 225.00

INTERNATIONAL AFFAIRS
Foreign Affairs Monthly
1-Year 7.00 2-Year 11.00 3-Year 14.00

TRAVEL TO THE USSR
Tourism Bi-monthly
1-Year 12.00 2-Year 18.00 3-Year 24.00

A WINDOW ON THE SOVIET UNION

GIFT
12-sheet multi-coloured Calendar 1972. 2 year and 3 year subscribers will receive in addition Calendar for 1973 and 1973-1974 respectively. Calendars limited, subscribe early to avoid disappointment.

SPORT in the USSR
Sports Monthly
1-Year 4.00 2-Year 6.00 3-Year 8.00

SOCIAL SCIENCES
QUARTERLY JOURNAL
ANNUAL Rs. 36.00
SINGLE COPY Rs. 10.00

FOR NON-RECEIPT OF MAGAZINES OR ANY DISCREPANCY OR CHANGE OF ADDRESS WRITE TO THE AGENT CONCERNED

SOVIET MILITARY REVIEW
Illustrated Monthly
1-Year 15.00 2-Year 22.00 3-Year 30.00

SUBSCRIBE WITH AUTHORISED AGENT

Visalaandhra Publishing House
Eluru Road Centre : : VIJAYAWADA-2
Visalaandhra Book House
Sultanbazar : : HYDERABAD


# తీరళలో స్వదేశీ, విదేశీ తోటలను జాతీయం చేయాలి

## విశ్వనాథన్ ప్రకటన

కొచ్చిన్, జనవరి 4

కేరళలోని స్వదేశీ, విదేశీ తోటలను రాష్ట్ర ప్రభుత్వం జాతీయంచేయాలని తమ పార్టీ కోరుతున్నదని ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ విశ్వనాథన్ నేడిక్కడ అన్నారు.

విదేశీ తోటలను జాతీయం చేయాలనీ, స్వదేశీ తోటలపై గరిష్ఠపరిమితి విధించాలనీ ప్రదేశ్ యూనియన్ కాంగ్రెస్ చేసిన డిమాండును తమ్మ ప్రస్తావించారు.

"గరిష్ఠపరిమితి ఎందుకు? రెండిటినీ(స్వదేశీ విదేశీ తోటలను) జాతీయం చేయాలన్నదే మా లక్ష్యం" అని శ్రీ విశ్వనాథన్ పత్రికల వారితో అన్నారు.

ఈనెల 5, 6, 7 తేదీల్లో సమావేశం కానున్న ఐక్యసంఘటన-కాంగ్రెస్ సంయుక్త కమిటీ కాంపరిమితిగల కనీస కార్యక్రమానికి తుదిరూపం ఇస్తుందన్నారు.



బంగ్లాదేశ్ లోని ఫరీద్‌పూర్‌లో పౌర జీవితం పునరుద్ధరణ

మరికొందరు మహావీరచక్ర గ్రహీతలు

## విజయవాడ నాటు పొగాకు వర్తకుల సంఘ కార్యవర్గం

విజయవాడ, జనవరి 4

విజయవాడ నాటు పొగాకు వర్తకుల అసోసియేషన్ 18 వ వార్షిక సమావేశము శ్రీ జి. నాయ్యు అధ్యక్షతన డిసెంబర్ 2 వ తేదీన జరిగింది.

సమావేశంలో నూతన కార్యవర్గం ఎన్నిక జరిగింది.

అధ్యక్షులు శ్రీ జి. నాయ్యు, ఉపాధ్యక్షులు శ్రీ కె. అన్నపూర్ణయ్య, కార్యదర్శి శ్రీ కె. రామనాథం, సహాయ కార్యదర్శి శ్రీ ఎ. రామారావు కోశాధికారి శ్రీ కె. సత్యనారాయణ మరి 20 మంది కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైనారు.

(వి.వి.)

## సింహళ రాజ్యాంగానికి పార్లమెంట్ ఆమోదం

కొలంబో, జనవరి 3

సింహళం పార్లమెంటు యీ రోజు ముసాయిదా రాజ్యాంగాన్ని స్థూలంగా ఆమోదించింది.

జాతీయ అసెంబ్లీ ఆమోదించిన ప్రాథమిక సూత్రాలకు అనుగుణంగా ముసాయిదా పున్నదని 151 మంది సభ్యులుగల ప్రతినిధుల సభ ఒక తీర్మానాన్ని ఆమోదించింది.









# బంగ్లాదేశ్‌లో సామ్రాజ్యవాద, గుత్త, ఫ్యూడల్ శక్తులకు సమాధి

## నేషనల్ అవామీపార్టీ నాయకులు ముజఫర్ అహమ్మద్ ఉద్ఘాటన

న్యూఢిల్లీ, జనవరి 4

"గుత్తపెట్టుబడిదార్లు, ఫ్యూడల్ పెత్తందార్లు, సామ్రాజ్యవాద శక్తుల జైవాతీలు" నుండి బంగ్లాదేశ్ ఈనాడు విముక్తి అయింది. తద్వారా యీ దేశం ఎంతో సుసంపన్నం అయిందని నేషనల్ అవామీ పార్టీ అధ్యక్షులు ప్రొఫెసర్ ముజఫర్ అహ్మద్ నేడిక్కడ అన్నారు.

యు. యన్. ఐ. విలేకరితో ఆయన మాట్లాడారు. "జాతీయ విముక్తికై పోరాడిన ఈ పోరాటంలో సామాజిక వ్యవస్థను నిర్మిస్తున్న ఈ జబ్బుల్నీ తుడిచి పెట్టుకుపోయాయి." అన్నారు.

గంటంలో తూర్పు పాకిస్తాన్‌లో ఉన్న పశ్చిమపాక్ గుత్త సంస్థలు కిడ్నాపయిన బిడ్డాయి. అలాగే ఎన్నిసార్లకు చందిన బడాబూస్వామ్యులుకూడా పోయారు. విముక్తి పోరాటంలో అమెరికా వహించిన దుష్టపాత్రి దేశ ప్రజలకొకే స్పష్టం తెలిసింది.

మిస్లిం లీగ్, జమాయత్ ఎ ఇస్లామీవంటి అభివృద్ధి నిరోధక మతోన్మాద శక్తులన్నీ ప్రజల నిర్దిష్టంలో బట్టిన పేపుల్లా పడి ఉండేటట్టు చేయగల్గాం.

అన్ని రాజకీయపార్టీల నుండి చురుకైన తోడ్పాటు స్వీకరించడానికి అగిన ఏర్పాట్లను ప్రభుత్వం చేయాల్సి ఉంది. ప్రభుత్వానికి మేము వ్యతిరేకమని తెలపలేము. జాతీయపునర్నిర్మాణకార్యక్రమంలో అన్ని రాజకీయ పార్టీలూ శక్తివంతంగా, చురుగ్గా సహకారం ఇవ్వాలని ప్రజలంతా కోరుకుంటున్నారు.

ప్రజలందరూ ఇలా భావించడం వలనే మార్చిదేశానికి మౌలానా భషానీ తిరిగి తిరుగు వెళ్ళడానికి నేను ఢిల్లీ వచ్చాను అని ముజఫర్ అహ్మద్ చెప్పారు.

### పి. ఐ. ఎ "అదృశ్య ప్రభుత్వ" ప్రచారం

"పి. ఐ. ఎ అదృశ్య ప్రభుత్వం" దేశభద్రతకు పెద్ద ప్రమాదంగా పరిణమిస్తుంది.

బంగ్లాదేశ్‌లో దెబ్బతిన్న ఆర్థిక పరిస్థితిని ఆసరాగా తీసుకోవడానికి అమెరికా ప్రయత్నిస్తుంది తరచుదుగా ఎగా చూసి మేము వర్గాలమా. రాజకీయ వర్గాలూ చొప్పించడానికి ప్రయత్నిస్తుంది.

అమెరికా సామ్రాజ్యవాదులు తమ ప్రచార పాదనాలతో భారత్‌కు వ్యతిరేకంగా తీవ్ర ప్రచారం సాగిస్తున్నారు. భారత విముక్తి సేనలను ఆక్రమణ సేనలుగా చిత్రిస్తున్నారు.

కాని భారత సేన తమ స్నేహహస్తంతో, సర్వసిద్ధతనలో బంగ్లా ప్రజల మన్ననలు పొందగలిగింది.

దాని దేశాలు పి. ఐ. ఎ తప్పుచేసి అందనాసేసి తప్పుచేశాయి. అయితే భారత్ గాని మేముగాని మళ్ళీ అదే తప్పు చేయబోము అని అహ్మద్ స్పష్టీకరించారు.

### పునర్నిర్మాణ సమస్య

ప్రజలు ప్రాథమికమయిన కనీసావసరాలు తీర్చడం బంగ్లాదేశ్‌లోని ప్రధాన కర్తవ్యం. కిరోసిన్, అవసరాలు, ఉప్పు, అగ్గిపుల్లలు దాని కొరతగా ఉన్నాయి.

త్వరలో కొంత ఆహార ధాన్యాలు కూడా దిగుమతి చేసుకోవలసి ఉంటుంది. ఇవన్నీ సమకూరిన తర్వాతనే భారీ ఎత్తున పునర్నిర్మాణ కార్యక్రమం గురించి ఆలోచించాల్సి ఉంటుంది అని అన్నారు.

## బంగ్లా ప్రభుత్వంపై పశ్చిమదేశాల నీచ ప్రచారం

### ప్రావ్దా ఖండన

మాస్కో, జనవరి 3

బంగ్లాదేశ్ ప్రభుత్వం తీసుకుంటున్న న్యాయమైన చర్యలను "నిరంకుశ చర్యలు"గా చిత్రించి విదేశాలవారు చేస్తున్న పశ్చిమదేశాల పీడ్రవచారాన్ని సోవియట్ కమ్యూనిస్టుపార్టీ పత్రిక ప్రావ్దా దాకా విలేకరి ఇవాన్ షెడోవ్ చేసు కఠినంగా విమర్శించారు.

అమాయక ప్రజలను మూకుమ్మడిగా హత్యలు చేసిన వారిని శిక్షించడానికి క్షమం చేయడం బంగ్లా ప్రభుత్వం న్యాయ స్థానాలు ఎర్పాటు చేస్తున్న విషయాన్ని అమాయ ఖండ రంగా తెలిపాడు.

"తూర్పు బెంగాల్ అధికారుల తీసుకుంటున్న న్యాయమైన చర్యలను ప్రతికార చర్యలుగా చిత్రించడానికి కొన్ని పశ్చిమ దేశాల ప్రచారణలు, సామ్రాజ్యవాద ప్రచార సాధనాలు ప్రయత్నిస్తున్నాయి. అయితే ఇది పచ్చిఅబద్ధమని స్పష్టమే అని వ్రాశారు.

### 30 లక్షల మందిపై దారుణ తృత్యాలు

30 లక్షల మందికి పైగా ప్రజలనిర్మూల పాక్ సైన్యాలు చంపడం, గాయపరచడం లేక జైళ్ళకు పెట్టడం జరిగిందని అమాయ అందరూ వెలాడు.

ఢాకాలో పాక్ సేన లొంగిపోయే ముందు 800 మందికి పైగా టీచర్లు, డాక్టర్లు, జర్నలిస్టులు, ప్రజానాయకులు—మొత్తం రాజధాని మేధావి వర్గంలోని ప్రముఖులందరూ మూకుమ్మడి హత్యాకాండకు గురి అయ్యారని షెడోవ్ తెలిపాడు.

### హత్యలకుముందే జాబితాలు

"తాము చంపవలసిన మూడు వేలమంది బెంగాలీ మేధావుల జాబితాలు దాదాపు రోజుల క్రిందే తూర్పు బెంగాల్‌లోని పశ్చిమ పాకిస్తాన్ నాయకుడి నివాసానికి దొరికాయి. ఈ దారుణమయిన సంఘటనలు దాదాపు 90 పేజీలున్నాయి" అని షెడోవ్ వెల్లడించారు.

"ఈ మూకుమ్మడి హత్యాకాండకు గత వసంతకాలం నుండే సన్నాహం చేసి అమలు చేశారని ఢాకాలో పరిశోధన చేస్తున్నారు" అని అమాయ వ్రాశారు.

## ఉత్కళ కాంగ్రెస్ కాంగ్రెస్‌తో విలీన మయ్యే అవకాశంలేదు

— శతవధి

కటక్, జనవరి 4

కాంగ్రెస్‌తో ఉత్కళ కాంగ్రెస్ విలీన మయ్యే అవకాశాలను కేంద్రమంత్రి శ్రీమతి నందినీశతపథి నేడిక్కడ త్రోసిపుచ్చారు.

కాంగ్రెస్‌తో తమకు పైత్రాంతికవిభేదాలు లేవని ఉత్కళ కాంగ్రెస్ నాయకులు పదే పదే చెప్పారు. అయితే స్వతంత్రపార్టీ నాయకత్వాన ఉన్న మిశ్రమ నాయకత్వంలోనే ఉండాలనే ఆకాంక్ష వారి ప్రకటనలను వమ్ము చేసింది అని శ్రీమతి శతపథి అన్నారు.

విన్నవి ఉత్కళ కాంగ్రెస్ కు రాజీనామా చేసిన శ్రీ గౌరహరి మహాపాత్రో రాజ్యసభకు పోటీచేయనున్నారు. ఆ పోటీలో రాష్ట్రంలోని ప్రతిపక్షాలన్నీ ఐక్యం అవ్వాలని ప్రభుత్వం కోరుకుంది అన్నారు.

రాజ్యసభకు జరిగే ఎన్నికలలో శ్రీ మహాపాత్రో నామినేషన్ వేశారు. ఆయన నామినేషన్ తిరస్కరించడమైనది.

## కుమార్ కెమికల్స్ వర్కర్ల అగచాట్లు

హైదరాబాద్, జనవరి 3

అనకుమోతాయి. కాగా మన దేశంలోగల కుమార్ కెమికల్స్ వర్కర్లకు యింత యీ రెండు పరిశ్రమలు సాధించ వడనగా డిసెం 1500 మరియు 100 ఉన్నులు ఇస్తున్నాయి.

పరిశ్రమల అభివృద్ధి కార్పొరేషన్‌కు కుమార్ కెమికల్స్‌లో వాటా ఉన్నప్పటికీ దీని మేనేజ్‌మెంటును ప్రైవేటు వ్యక్తి అయిన శ్రీ వి. కె. భండారి దయా దాక్షిణ్యాలకు వదిలి వేశారు.

పరిశ్రమల అభివృద్ధి కార్పొరేషన్ అప్పు మంజూరు చేసినప్పటికీ ఈ ఫ్యాక్టరీ ఆర్థిక సంక్షోభంలో తరచు మునుగుతూ వున్నది. మంజూరు చేసిన అప్పు విడుదల కాలేదనీ అది విడుదల కాగానే వర్కర్లకు వేతనాలు అందచేస్తానని శ్రీ భండారీ అంటున్నాడు.

ఈ పరిశ్రమ కొనసాగడానికి సరియైన చర్యలు తీసుకొని వర్కర్లు ఎదుర్కొంటున్న నిరుద్యోగ సమస్యను తొలగించాలని మంత్రిని వీరు మెమొరాండంలో కోరారు.

ఈ పరిస్థితిని పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకుంటానని మంత్రి హామీ ఇచ్చారు.

ఈనెల ఒకటవ తేదీన దాదాపు గోదావరిలోని ఎ.టి.యు.సి. ఆఫీసులో శ్రీ పి. వెంకటేశ్వరరావు అధ్యక్షతన వర్కర్లు సమావేశమయ్యారు.

వేతనాలు సక్రమంగా చెల్లించే విధంగా చూడాలని ప్రభుత్వాన్ని సమావేశం కోరింది.

## ఒరిస్సాప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజా ఉద్యమాల వెల్లువ

### శాసనసభముందు ఈనెలరేన కమ్యూనిస్టు, కాంగ్రెస్, పి. ఎస్. పి. ల సంయుక్తప్రదర్శన

(మా ప్రత్యేక విలేకరి)

కటక్, జనవరి 3

ఒరిస్సాలోని ప్రజావ్యతిరేక, లంచగొండి ప్రభుత్వాన్ని అధికారంనుండి తొలగించడానికి గాను రాష్ట్ర వ్యాపితంగా ప్రజా ఉద్యమాలు ఒకటో తేదీనుండి తీసుకున్నాయి.

రాష్ట్ర శాసనసభ ఎదుట ఈ నెల 6 వ తేదీన కమ్యూనిస్టుపార్టీ, కాంగ్రెస్, పి.ఎస్.పి. లు సంయుక్తంగా ఒక ప్రదర్శనను నిర్వహించదలచుకున్నాయి. రాష్ట్ర వ్యాపితంగా జరుగుతున్న ప్రజా ఉద్యమాల నేపథ్యంతో అధికార పార్టీల పరిస్థితి కుడితిలోపడ్డ ఎలుక తందంగా తయారైంది.

అవినీతితో జబ్బుపోయిన, అధికారంలో గల పార్టీలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక చర్యల వల్ల ప్రజలు విసిగిత్తి పోయారు.

కనీసవి ఎదుర్కొంటు పాలనా కీడి వల్ల ధ్వంసమైన ఒరిస్సా రాష్ట్ర ఆర్థికవ్యవస్థను మెరుగుపరచడానికి బదులుగా, ఒరిస్సా ప్రభుత్వంలోని రాజకీయ పార్టీలు బీడీ అకుల వ్యాపారులనుండి రు. 65 లక్షల లంచం పుచ్చుకొని ప్రభుత్వ ఖజానాకు రావలసిన దాదాపు మూడు కోట్ల రూపాయలను వారికి దానాదత్తం చేశాయి.

ప్రజల దాకలేమీ ఎట్టించుకోకుండా తమ పొట్టలు నిండా లంచాలు ఎర్పరచుకుంటూ వ్యవహరిస్తున్న అధికార పార్టీల పైత్రికి విరసనగా రాష్ట్ర వ్యాపితంగా కమ్యూనిస్టు పార్టీ ఏర్పాటుచేసిన సభలు, సమావేశాలు, ప్రదర్శనల్లో అసంఖ్యాకంగా ప్రజలుపాల్గొని తమ ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఇటువంటి ప్రదర్శనలు కొన్నింటిని కాంగ్రెస్, పి. యస్. పి. తదితర పార్టీలు కూడా ఏర్పాటు చేశాయి.

అధికారంలో గల పార్టీల లంచగొండి తనానికి వీడి అకుల కుంభకోణ మొత్తపు స్వాధీనంకాదు. గనుల లైసెన్సులు, బస్ రూట్ల పర్మిట్లు యింకా యితర అటవీ ఉత్పత్తుల కంట్రాక్టర్ల నుండి దండిగా లంచాలు పుచ్చుకున్నాయి.

ఇటీవల తుఫానులో వేలాది ప్రజలు మరణించారు. అక్షర మందికి తరచు దాచుకోవడానికి గూడులేకుండా పోయింది. రాష్ట్రానికి అనధికారంగా అందిన సహాయాన్నంతా అధికార పార్టీలు తమ వాటాకింద స్వాహా చేశాయి. ఇతర రాష్ట్రాలనుండి నిత్యం అవసర వస్తువులతో పెద్ద మొత్తాలను కాజేసి ప్రజలకు సామాన్యంగానే అమ్మి అంద జేశారు. రెండవ ఎంటర్‌కు అన్నులు, విత్తనాలు, గ్రాంటులు యిస్తామని ప్రభుత్వం చేసిన ప్రచారమంతాబూటకంగాతయారైంది. వీటికొరకు పాపలాడే రైతులను అన్ని స్థాయిల్లో అవినీతి పెద్దభూతం పీడిస్తున్నది.

పైగా రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు యిచ్చిన అగిన మొత్తాలను కేటాయించలేదని ప్రజా ఆగ్రహాన్ని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంపైకి మళ్ళిస్తున్నది.

రాష్ట్రం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కేంద్రం తగినంత శ్రద్ధచూపించ లేదనడంలో ఏ మాత్రం సందేహం లేదు. కాని కేంద్రం వివిధ రూపాల్లో అందజేసిన 19.28 కోట్ల రూపాయలను ఈ ప్రజా వ్యతిరేక ప్రభుత్వం సక్రమంగా వినియోగించ లేదు.

బంగ్లాదేశ్ అవతరణ అందుకు సోవియట్, తదితర సోషలిస్టు దేశాలు చేసిన సాయం, మనదేశానికి ప్రదర్శించిన ధైర్య సాహసాలను అభినందిస్తూ, విశ్వసనీయ మానవ కృత్యత దృష్టిని ఇండిస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు విరసనగానూ, గత డిసెంబరు 27 వ తేదీన ప్రదర్శనలు . బహిరంగ సభలు జరపాలని రాష్ట్ర కమ్యూనిస్టు సమితి ఇచ్చిన పిలుపును ప్రజలు విజయవంతం చేశారు.

సంబల్‌పూర్ - రూర్కెలా, కీంజార్ పుర్, బలాంగీర్, బారిపాడ, కటక్, పురి వెల్లూర్, బరాబిల్, భద్రాక్‌పూర్, తదితర నగరాలతోసహా రాష్ట్ర వ్యాపితంగా సభలు, ప్రదర్శనలు జరిగాయి. ఈ సభల్లో ప్రసంగించిన నాయకులంతా అధికారిత ప్రజలను మాడ్చుతున్న ప్రజా వ్యతిరేక ప్రభుత్వాన్ని కూలదోయాలని పిలుపిచ్చారు. ఈ సభలలో రాష్ట్ర కమ్యూనిస్టు కార్యదర్శి సత్యులు (రీయాకులు డి. వి. మహాంతి, రామకృష్ణపట్నాయక్, రామచంద్ర, మిశ్రా, పదాంచరణ్ మహంతి, లోకనాథ్ పరిడా విశ్వనాథ్ రాహా కాంగ్రెస్ నాయకులు, అనిల్ మహాపాత్రో, గంగాధర్ పాణిగ్రాహి, దుర్గాసత్పతి, పద్మనాభ్ పరిడా, భగవాన్ సాహూ ప్రసంగించారు.

## ఎయిర్‌ఫోర్స్ స్టేషన్ సూర్యలంక

1971-72 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన పనులు చేయుటకు భారత రాష్ట్రపతి తరపున నీలం చేసిన కెండర్లు కమాండింగ్ ఆఫీసర్, ఎయిర్‌ఫోర్స్ స్టేషన్, సూర్యలంక (పి.ఓ.) దాసర్లపాలెం (జిల్లా) ఆంధ్రప్రదేశ్ వారిచే 23-1-1972 వరకు కొనబడుతున్నవి. ఇక్కడ పేర్కొనబడిన కాంట్రాక్టర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును. కాంట్రాక్టు విలువ రు. 10,000/-. ఆర్థిక సంవత్సరంలో కావలసిన ప్రయోజనం కలిగిన ఒక్కొక్క అయిటమును ఎవరుగా చూపబడినది.

తారీకు-12, అంగళాలు-25, దాచిన చెక్కు-30 యాంకరు 30, మింతులు-25 ఇంగువ 15, పసుపు-18, బెల్లం-12, ఎండు మిర్చి - 140. ధనియాలు - 125, వనువు-80, గింజలులేని చింతపండు 130, జీలకర్ర 45, మిరియాలు 35, ఆవాలు 25, పోపుగింజలు 12, వెల్లుల్లి 80.

కెండరు ఫారములు, కాంట్రాక్టు షరతులు పై అడ్రస్సు నుండి ఉచితంగా 22.1.72 వరకు లభించును. కెండరు ఫారములు పూర్తి చేయుట ఎల్లెస్సుపరి. పెట్టిన ఇవ్వబడిన నిబ్బంధనలకు పూర్తి వివరాలు కెండరు ఫారములతో జారీ చేయబడును. కెండర్లు 24-1-1972 ఉదయం 10 గంటలకు అన్నిటికి హాజరైన కెండరుదారుల సమక్షంలో తెరవబడును.

davp - 682 (409)/71

## హరిజనులకు గెజిటెడ్ ఆఫీసర్ ఉద్యోగాలు

కొచ్చిన్, జనవరి 3

మొత్తం గెజిటెడ్ ఆఫీసర్ల ఉద్యోగాలలో కనీసం ఒక శాతం హరిజనులకు కల్పించాలని కేరళ ప్రభుత్వం భావిస్తోంది.

హరిజనులు, షెడ్యూల్డు కులాలవారు, గిరిజనులకు ప్రభుత్వోద్యోగాలలో 10 శాతం రిజర్వు చేసినప్పటికీ ఇంకా అనేక ప్రభుత్వ కార్యాలయాల్లో కనీసం ఒక్క హరిజన అధికారికూడా లేకపోవడం హరిజన సంక్షేమ మంత్రి శ్రీ వెల్లాయుధన్ నేడిక్కడ అన్నారు. అందువలన ప్రభుత్వం కొన్ని అంశాలను సడలించి, గెజిటెడ్ ఉద్యోగాలకు హరిజనులను నేరుగా నియమించే కమిషన్ ద్వారా రిక్రూట్ చేసుకొంటామన్నారు.

పోలీసు దళాల్లో హరిజనులను చేర్చుటనే విషయమై కొన్ని నిబంధనలను సడలించాలని కూడా ప్రభుత్వం నిర్ణయించింది.

హరిజన ఇంజనీర్లు డాక్టర్లు, లాయర్లు ప్రైవేటు ప్రాక్టీసు పెట్టుకునేందుకు ఆర్థిక సాయం చేసేవిషయం ప్రభుత్వం పరిశీలిస్తున్నదన్నారు.


# WARNING




Be Aware of *Self Appointed* Mafatlal Dealers

All genuine Mafatlal Dealers display a certificate of appointment signed by our Marketing Director with a gold embossed seal of the Group shown alongside.

Please insist on inspecting the certificate of appointment before you buy genuine and reliable Mafatlal Textiles at retail prices approved by us.

MAFATLAL GROUP

WARNING TO UN-AUTHORISED DEALERS

Reproducing our Group emblem or Trade Marks of any of our Mills on sign boards, cash memos, packing materials and advertising media without our express written permission and authority amounts to infringement and falsification of our Registered Trade Marks and using false trade description punishable in law.

Only the following dealers are the Authorised Dealers of our Group and we have no others in the area.

## Approved Retail Shops in Andhra Pradesh

Fair Price Cloth Stores, Abid Rd., Opp. Grammar School, HYDERABAD.

Thondepu Brothers, Trunk Rd. NELLORE.

Babu Textiles, Main Rd. Machilipatnam.

Fair Price Cloth Stores, M.G. Rd. SECUNDERABAD,

Sri Padma Textiles, Main Rd. RAJAHMUNDRY,

Bhaskar, Bazaar St. TIRUPATI.

Tri Bhavan, Ghashmandi Corner, Rastrapati Road., SECUNDERABAD.

Hirawat Textiles, Main Rd. VISAKHAPATNAM.

Venkateswara Textiles Park Rd. GUNTUR.

Thondepu Brothers, Besant Rd. Governorpet, VIJAYAWADA.

Venkatesh Vastralaya, Subhash Rd. KAKINADA.


విశాలాంధ్ర విశాల సమితి తరపున ప్రింటర్ అండ్ పబ్లిషర్: టి. వెంకటేశ్వరరావు, ఎడిటర్: వేమూలపల్లి శ్రీకృష్ణ ముద్రణ: స్వతంత్ర ఆర్టు ప్రింటర్స్, విజయవాడ-4. R. No. 1138/57